


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 112 | కర్నూలు | శుక్రవారం 05-06-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi



## శ్రీసిటీలో రైల్వే రోలింగ్ మిల్లు

రష్యా దిగ్గజానికి లోకేష్ కీలక ప్రతిపాదనలు



- రష్యా పర్యటనలో నోవోస్టల్-ఎం చైర్మన్‌తో మంత్రి లోకేష్ సమావేశం
- భారత్‌లో అత్యాధునిక ఈఏఎఫ్ స్టీల్ ప్లాంట్ నిర్మించాలని విజ్ఞప్తి
- శ్రీసిటీలో రైల్వే ట్రాక్ రోలింగ్ మిల్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన
- ఆటోమోటివ్, షిప్‌బిల్డింగ్ పరిశ్రమలకు వైర్ ఫ్యాక్టరీ నిర్మాణంపై చర్చ
- లోకేష్ ప్రతిపాదనలను పరిశీలిస్తామన్న నోవోస్టల్ చైర్మన్

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రష్యాలో పర్యటిస్తున్న రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్, తన పర్యటనలో మూడో రోజు - మిగతా 2 లో

## దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి



- బియ్యం దొంగతనం చేశానని తనపై ఆరోపణలు చేస్తున్నారన్న పేర్ని నాని
- దమ్ముంటే విచారణ జరిపి జైల్లో పెట్టాలని సవాల్
- డీఎస్సీలో చేసిన పాపాలు చంద్రబాబును, మంత్రులను వదిలిపెట్టవని వ్యాఖ్య

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో డీఎస్సీ, స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీ వ్యవహారం ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ఈ అంశంపై వైసీపీ సీనియర్ నేత, - మిగతా 2 లో

# ఏపీ కేబినెట్ భేటీ 'అమరావతి ఐ' సహా కీలక ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం
- లండన్ ఐ తరహాలో అమరావతిలో 'అమరావతి ఐ' నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 125 రోజులకు పెంచుతూ కీలక నిర్ణయం
- రాష్ట్రానికి కొత్త విమానయాన పాలసీ, పర్యాటకాన్ని పెంచేలా బీచ్ షాక్‌ల ఏర్పాటు
- అగ్రిగోల్డ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కోర్టుకు సిబ్బంది నియామకం, సబ్ కమిటీ ఏర్పాటు
- పోలవరం ఎడమ కాలువకు సవరించిన అంచనాలు, పలు పారిశ్రామిక ప్రాజెక్టులకు భూకేటాయింపులు



2లో

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేసే పలు చారిత్రాత్మక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చే 'అమరావతి ఐ' ప్రాజెక్టు నుంచి గ్రామీణ పేదల బతుకులకు

# ఇరాన్‌పై యుద్ధం ఆపాల్సిందే

- ట్రంప్‌కు ఎదురుదెబ్బ, యూఎస్ హౌస్‌లో సంచలన తీర్మానం!
- ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యలను నిలిపివేయాలని ప్రతినిధుల సభ డిమాండ్
- ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా 215-208 ఓట్ల తేడాతో తీర్మానం ఆమోదం
- డెమొక్రాట్లతో కలిసి ఓటింగ్ లో పాల్గొన్న పలువురు రిపబ్లికన్ పార్టీ సభ్యులు
- ఓటింగ్‌ను నిలిపివేయాలని చూసిన హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్ వ్యూహం ఫ్లాప్



ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యలకు తక్షణమే బ్రేక్ వేయాలని డిమాండ్ చేస్తూ యూఎస్ ప్రతినిధుల సభ (ఎశీబంవ శీట =వజూతీవంవఅ్‌ఱఙవం) బుధవారం ఒక సంచలన 'వార్ పవర్స్ రిజల్యూషన్' (యుద్ధ అధికారాల తీర్మానం)ను - మిగతా 2 లో

# కువైట్ ఎయిర్ పోర్టుపై డ్రోన్ ఇలా పడింది

- కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై డ్రోన్ దాడి
- దాడి దృశ్యాలను విడుదల చేసిన కువైట్ ప్రభుత్వం
- ఇరాన్ దాడి చేసిందన్న కువైట్, ఆరోపణలను ఖండించిన ఇరాన్



కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం నిన్న డ్రోన్ దాడితో దద్దరిల్లిన విషయం తెలిసిందే. ఎయిర్‌పోర్ట్‌లోని టెర్మినల్ 1పైకి దూసుకొచ్చిన ఓ డ్రోన్ భారీ పేలుడుకు కారణమైంది. ఈ ఘటనలో ఒక భారతీయ పౌరుడు మరణించగా,- మిగతా 2 లో

## మళ్లీ డీలిమిటేషన్ బిల్లు

ప్రాంతీయ పార్టీలతో కేంద్రం రహస్య సంప్రదింపులు!



- డీలిమిటేషన్ బిల్లుపై కేంద్రం మరోసారి కసరత్తు చేస్తున్నట్లు సమాచారం
- 2029 ఎన్నికల లోపే పూర్తి చేయాలని యోచన
- ప్రాంతీయ పార్టీలతో కేంద్రం సంప్రదింపులు
- గతంలోని వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని ఆచితూచి అడుగులు
- ఏకాభిప్రాయం కోసం ముందస్తు చర్చలు

నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మరోసారి తెచ్చే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది.- మిగతా 2 లో

# ఇరాన్ యుద్ధ ప్రభావం తగ్గించేందుకు కేంద్రం చర్యలు

- ఇరాన్ యుద్ధం సెగ.. భారత ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు కేంద్రం కీలక నిర్ణయం?
- ప్రభుత్వ సెక్యూరిటీలపై క్యాపిటల్ గెయిన్స్ టాక్స్ రద్దు చేసే యోచన
- ఆదాయపు పన్ను చట్ట సవరణకు ఆర్డినెన్స్ తెస్తున్నట్లు సమాచారం
- స్టాక్ మార్కెట్ల నుంచి రూ.2.5 లక్షల కోట్లు ఉపసంహరించుకున్న విదేశీ మదుపర్లు



2లో

ఇరాన్ యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉంది. ఈ ప్రతికూల ప్రభావాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ కీలక అడుగు వేసినట్లు తెలుస్తోంది. దేశంలోకి విదేశీ పెట్టుబడులను పెద్ద ఎత్తున

## రాహుల్ 'ఆర్థిక సునామీ' వ్యాఖ్యలు

భయాన్ని సృష్టించవద్దని బీజేపీ హెచ్చరిక



- దేశంలో ఆర్థిక సునామీ తప్పదని రాహుల్ గాంధీ హెచ్చరిక
- ఇది కేవలం భయాన్ని సృష్టించడమేనని తిప్పికొట్టిన బీజేపీ
- దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని పలు గణాంకాలు విడుదల
- ఎమర్జెన్సీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ గత చరిత్రను గుర్తుచేసిన నేతలు

దేశంలో త్వరలో 'ఆర్థిక సునామీ' రాబోతోందని, ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా పరిస్థితులను- మిగతా 2 లో

## 50 నుంచి 100 శాతం భూముల విలువ పెంపు

కీలక వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి



- జూన్ 5 నుంచి కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయని ప్రకటించిన ప్రభుత్వం
- ఈ పెంపుతో ఖజానాకు రూ.1,400 కోట్ల అదనపు ఆదాయం అంచనా
- రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు లేదని, సబ్-రిజిస్ట్రార్ల అధికారాలకు కోత విధించినట్టు వెల్లడి

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భూముల విలువలు 50 నుంచి 100 శాతం వరకు పెరగనున్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ వెల్లడించారు. - మిగతా 2 లో

## చంచల్‌గూడ జైల్లో బాల్క సుమన్‌ను కలిసిన కేటీఆర్



- సింగరేణి ఆస్తులను ధ్వంసం చేయాలంటూ బాల్క సుమన్ వ్యాఖ్యలు
- చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సుమన్
- కేటీఆర్‌తో పాటు జైలుకు వెళ్లిన తలసాని, సుధీర్ రెడ్డి

చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను - మిగతా 2 లో

# భారతదేశంలో 6 డీఏలు పెండింగ్‌లో పెట్టిన రాష్ట్రం ఇదే

- రేవంత్ సర్కారుపై హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు..
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ సంబరాల రోజు ఏదైన శుభవార్త
- చెప్తారా అని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు ఆశతో ఎదురు చూశారని మాజీ మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలుచేశారు.



2లో

తెలంగాణ రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. ఒకవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రచ్చ నడుస్తున్న విషయం తెలిసిందే. మరోవైపు బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి సీఎం రేవంత్ రెడ్డి

# శ్రీసిటీలో రైల్వే రోలింగ్ మిల్లు

మొదటిపేజీ తరువాయి – కీలక సమావేశం నిర్వహించారు. రష్యాకు చెందిన ప్రముఖ మెటలర్జికల్ హోల్డింగ్ కంపెనీ 'నోవోస్టల్-ఎం' చైర్మన్ ఇవాన్ డెమ్చెంకోతో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో భేటీ అయ్యారు. భారత్‌లో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించి, పలు కీలక ప్రతిపాదనలు ఆయన ముందుంచారు. భారత్‌లో ప్రస్తుతం పారిశ్రామిక వాతావరణం అత్యంత అనుకూలంగా ఉందని లోకేష్ తెలిపారు. పర్యావరణ అనుమతులు వేగంగా లభిస్తున్నాయని, మౌలిక సదుపాయాల మార్కెట్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని వివరించారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకుని, అత్యుత్తమ శ్రేణి రీబార్, వైర్ రాడ్‌లను తయారుచేసే అత్యాధునిక ఎలక్ట్రిక్ ఆర్క్ ఫర్నేస్ (ఈఏఎఫ్) స్టీల్ ప్లాంట్‌ను భారత్‌లో నిర్మించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీలో తక్షణ రైల్వే సైడింగ్ కనెక్టివిటీతో కూడిన స్ట్రక్చరల్ సెక్షన్, రైల్వే ట్రాక్ రోలింగ్ మిల్లును ఏర్పాటు చేయాలని కోరారు. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని ఆటోమోటివ్, షిప్‌బిల్డింగ్ పరిశ్రమలకు నేరుగా ముడిసరుకు అందించేందుకు ప్రత్యేకమైన హార్డ్‌వేర్ గాల్వనైజ్డ్ వైర్ ఫ్యాక్టరీని నిర్మించాలని సూచించారు. వీటితో పాటు, ముడి పదార్థాల లాజిస్టిక్స్ హబ్‌ను అభివృద్ధి చేయడానికి జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయాలని, తక్కువ కర్బన ఉక్కు తయారీలో భాగస్వాములు కావాలని ప్రతిపాదించారు. లోకేష్ ప్రతిపాదనలపై నోవోస్టల్-ఎం చైర్మన్ ఇవాన్ డెమ్చెంకో సానుకూలంగా స్పందించారు. తమ సంస్థ ఏటా 2.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి చేస్తూ, 60కి పైగా దేశాలకు ఎగుమతి చేస్తోందని వివరించారు. తమ మార్కెట్ విస్తరణలో భాగంగా భారతదేశ నిర్మాణ, ఉత్పాదక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఇప్పటికే జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు ముడిసరుకు అందిస్తున్నామని, ముంబై, చెన్నై వంటి నగరాల్లో పంపిణీ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. మంత్రి లోకేష్ చేసిన ప్రతిపాదనలు ఆకర్షణీయంగా ఉన్నాయని, వాటన్నింటినీ తమ బోర్డుతో చర్చించి, క్షుణ్ణంగా పరిశీలిస్తామని డెమ్చెంకో హామీ ఇచ్చారు. ఈ భేటీతో ఏపీకి మరో భారీ పెట్టుబడి మార్గం సుగమమైనట్లు తెలుస్తోంది.

# దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి

మొదటిపేజీ తరువాయి – మాజీ మంత్రి పేర్ని నాని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు, మంత్రులు అనిత, కొల్లు రవీంద్రలను టార్గెట్ చేస్తూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ అవగాహన సదస్సులో మాట్లాడిన ఆయన.. ప్రభుత్వానికి ఒక సవాల్ విసిరారు. "నేను బియ్యం దొంగతనం చేశానని నాపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు నిజంగా ధైర్యముంటే, నాపై విచారణ జరిపించి నన్ను జైల్లో పెట్టండి. 2029 నాటికి చంద్రబాబు ప్రభుత్వం కచ్చితంగా పడిపోతుంది. అంతవరకు మీకు చేతనైతే, దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి" అంటూ పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. స్పోర్ట్స్ కోటా నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని పేర్ని నాని ఆరోపించారు. ప్రభుత్వం మొదట క్రీడా కోటాను 3 శాతానికి పెంచుతూ జీవో ఇచ్చిందని, ఆ తర్వాత 382 మంది ఎంపికయ్యారని చెప్పిందని.. కానీ ఇటీవలే ఆటల సంఖ్యను 29 నుంచి ఏకంగా 67 కి పెంచి, అందులో 'బ్రిడ్జ్' (పేకాట) ను కూడా చేర్చారని విమర్శించారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను గత 9 నెలలుగా ఎందుకు బహిరంగపరచడం లేదు? ఐఏఎస్ అధికారి సంతకం కూడా లేకుండా ఆ లిస్ట్‌ను ఎలా విడుదల చేశారు? ఇప్పుడు కార్డు గేమ్స్ (పేకాట) ఆడేవారిని ఎంపిక చేయలేదని ప్రభుత్వం ఎందుకు మాట మారుస్తోంది? అని ప్రశ్నించారు. డీఎస్సీ నియామకాల్లో జరిగిన భారీ అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడానికి హోంమంత్రి అనితను ఒక కవచంలా వాడుకుంటోందని పేర్ని నాని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న అరాచకాలపై నోరు మెదపని ప్రభుత్వం.. ప్రతిపక్షాలు డీఎస్సీ స్కామ్‌ను లేవనెత్తినప్పుడు మాత్రం హైపర్‌యాక్టివ్‌గా మారుతోందని ధ్వజమెత్తారు. డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో జరిగిన 'పాపాలు' చంద్రబాబును, ఆయన మంత్రులను వదిలిపెట్టవని పేర్ని నాని హెచ్చరించారు.ద

# 50 నుంచి 100 శాతం భూముల విలువ పెంపు

ఈ నిర్ణయంతో ప్రభుత్వ ఖజానాకు అదనంగా సుమారు రూ.1,400 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. తెలంగాణలో భూముల మార్కెట్ విలువలను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. జూన్ 5వ తేదీ నుంచి సవరించిన కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ, వాస్తవ మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రభుత్వ విలువలను సవరించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ముఖ్యంగా అధిక డిమాండ్ ఉండే శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఖాజాగూడ వంటి ప్రాంతాల్లో పెంపు ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అయితే, రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచే ఆలోచన లేదని మంత్రి స్పష్టం చేశారు. అదే సమయంలో, పరిపాలనలో పారదర్శకత పెంచేందుకు సబ్-రిజిస్ట్రార్ల అధికారాలను గణనీయంగా తగ్గించినట్టు తెలిపారు. కొత్త రేట్లపై ప్రజల సందేహాలు, ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనున్నట్టు హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగాయని అన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితాలో పెట్టిందని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం గురించి కూడా మంత్రి మాట్లాడారు. ఈ పథకం కోసం ఇప్పటివరకు రూ.7,000 కోట్లు విడుదల చేశామని, ఒకవేళ కేంద్రం నుంచి నిధులు రాకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే బిల్లులు చెల్లించి ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తుందని భరోసా ఇచ్చారు.

# చంచల్‌గూడ జైల్లో బాల్క సుమన్‌ను కలిసిన కేటీఆర్

ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ములాఖత్‌లో కలిశారు. కేటీఆర్‌తో పాటు పార్టీ సీనియర్ నేతలు తలసాని శ్రీనివాస్ యాదవ్, సుధీర్ రెడ్డి కూడా బాల్క సుమన్‌ను పరామర్శించిన వారిలో ఉన్నారు. జైల్లో ఉన్న సుమన్‌కు పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఈ సందర్భంగా కేటీఆర్ భరోసా ఇచ్చారు.

**అసలు కేసు నేపథ్యం ఏంటి?**

సింగరేణి కాలరీస్ ఆస్తులను ధ్వంసం చేయాలంటూ, రైలు పట్టాలు కోసేయాలంటూ బాల్క సుమన్ ఇటీవల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆయనపై నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ తర్వాత ఈ కేసును బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. గడిచిన మే 26న తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన బహిరంగ సభలో బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ.. సింగరేణి కాలరీస్‌కు చెందిన జూనియర్ అసిస్టెంట్ ఆనంద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ అరెస్ట్ చర్యలు చేపట్టారు.

# భారతదేశంలో 6 డీఏలు పెండింగ్‌లో పెట్టిన రాష్ట్రం ఇదే



ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ సంబరాలు జరిగిన విషయం తెలిసిందే. పార్టీలకతీతంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి కూడా గన్ పార్క్ వద్ద అమర వీరులకు నివాళులు అర్పించి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ ఆవిర్భావ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో తాజాగా.. బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ డీఏలు, పీఆర్సీలు, రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్ ల ఆలస్యంపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంరోజున సీఎం రేవంత్ రెడ్డి తమకు ఏదైన శుభవార్త చెప్తారా అని ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో ఆశతో ఎదురు చూశారన్నారు. భారత దేశంలోనే ఆరు డీఏలు పెండింగ్ లో ఏ రాష్ట్రం కూడా పెట్టలేదన్నారు. అంతే కాకుండా.. పెట్రోల్ రేట్లు, డీజిల్ రెట్లు పెరిగాయి. ఎంతో ఆశతో ఎదురు చూసిన ఉద్యోగులకు సీఎం రేవంత్ మొండిచేయి చూపించారన్నారు. కనీసం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఎండకు రేవంత్ రెడ్డి పూర్తిగా సభలో ఉండకుండా.. మధ్యలోనే ముగించేశారన్నారు. ఆరు డీఏలు, పీఆర్సీలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. ఇక రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్ లు రాక కోర్టుల చుట్టు, ఆఫీసుల చుట్టు తింపుతు వారి గోసను తీసుకుంటున్నాడని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు ఘాటు విమర్శలు చేశారు.

**సిగాచి ఫ్యాక్టరీ బాధితులకు అందని సాయం..**

గతేడాది పటాన్ చెరువు పరిధిలోని సిగాచీ కెమికల్ ఫ్యాక్టరీ బాయిలర్ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 70 మంది వరకు కార్మికులు చనిపోయారు. ఆ రోజున ఘటన స్థలంకు సీఎం రేవంత్, కార్మిక శాఖమంత్రి వివేక్ వచ్చి రూ. కోటి చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటన చేశారు. ఈరోజు వరకు ఒక్కరికి ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు.

# ఏపీ కేబినెట్ భేటీ 'అమరావతి ఐ' సహా కీలక ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి – భరోసా ఇచ్చే కొత్త ఉపాధి హామీ పథకం వరకు దాదాపు 35కు పైగా కీలక అంశాలపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి ఆమోదముద్ర వేసింది. సమావేశం అనంతరం సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు కేబినెట్ నిర్ణయాలను సమగ్రంగా వివరించారు.

**అమరావతికి ఐకానిక్‌గా 'అమరావతి ఐ'**

లండన్, దుబాయ్ నగరాల్లోని ఐకానిక్ నిర్మాణాల తరహాలో, కృష్ణా నది ఒడ్డున ఆరు ఎకరాల విస్తీర్ణంలో 'అమరావతి ఐ' నిర్మాణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (ఐదీఖీూ) పద్ధతిలో 30 ఏళ్ల లీజు ప్రాతిపదికన ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. దీనికోసం టెండర్లు ఆహ్వానించేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా అమరావతి, కృష్ణా నది అందాలను పర్యాటకులు వీక్షించేందుకు వీలు కలుగుతుందని, ఇది ప్రపంచ పర్యాటక పటంలో అమరావతికి ప్రత్యేక స్థానం కల్పిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

**రాజధాని నిర్మాణ పనులకు ఊతం**

అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కేబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది. హైకోర్టు భవనం బాహ్య సుందరీకరణ పనుల కోసం రూ. 547 కోట్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. అదేవిధంగా, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు, ప్రిన్సిపల్ సెక్రటరీల నివాస భవనాల్లో హోమ్ ఆటోమేషన్, ఇతర ఆధునిక సౌకర్యాల కల్పన కోసం రూ. 94.90 కోట్ల పనులకు ఆమోదం తెలిపింది. రాజధానిలో అంతర్జాతీయ స్థాయి కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం కోసం ఏపీఐఐసీకి ఎనిమిది ఎకరాల భూమి కేటాయింపును నిర్ధారించారు. రానున్న 9-10 నెలల్లో దీని నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**గ్రామీణ ఉపాధికి 125 రోజుల గ్యారెంటీ**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్' (ఎదీ+-=ూహీూజీ×) పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. జూలై 1, 2026 నుంచి ఈ పథకం అమలులోకి వస్తుంది. దీని కింద ప్రస్తుతం ఉన్న 100 రోజుల ఉపాధి హామీని 125 రోజులకు పెంచారు. దీనివల్ల ప్రతి గ్రామీణ కుటుంబానికి అదనంగా ఏటా రూ. 7,675 లబ్ధి చేకూరుతుంది. ఈ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు సమకూరుస్తాయి. అంతేకాకుండా, కూలీలకు 15 రోజుల్లోగా వేతనాలు చెల్లించాలని, ఆలస్యమైతే రోజుకు 0.05% చొప్పున వడ్డీ చెల్లించాలని నిబంధన విధించడం గమనార్హం.

**కొత్త పాలసీలతో ప్రగతి పథం**

విమానయాన పాలసీ: రాష్ట్ర విమానయాన రంగంలో భారీ లక్ష్యాలతో కొత్త పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. 2035 నాటికి ప్యాసింజర్ మార్కెట్ షేర్‌ను 4 శాతానికి, ఎయిర్ కార్గో మార్కెట్ షేర్‌ను 5 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త విమానాశ్రయాలు, వాటర్ డ్రోమ్‌ల ఏర్పాటు, ఏరోస్పేస్ తయారీలో పెట్టుబడులను ఆకర్షించడం ఈ పాలసీ ముఖ్య ఉద్దేశాలు.

**బీచ్ షాక్ పాలసీ:** రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు గోవా, ఒరిస్సా తరహాలో బీచ్ షాక్‌ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పైలట్ ప్రాజెక్ట్‌గా తొలి దశలో చీరాలలోని సూర్యలంక, విశాఖపట్నం బీచ్‌లలో రెండేసి చొప్పున షాక్‌లను ఏర్పాటు చేస్తారు.

**అవయవదాన చట్టం:** అవయవదానం, అవయవ మార్పిడి కార్యకలాపాలను నియంత్రించేందుకు కేంద్రం తీసుకొచ్చిన 'ది ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ యాక్ట్-2011'ను రాష్ట్రంలో అమలు చేసేందుకు కేబినెట్ నిర్ణయించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, అవయవాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈ చట్టాన్ని ఆర్డినెన్స్ రూపంలో తీసుకురానున్నారు.

**వ్యవసాయం, పరిశ్రమలకు చేయూత**

పోలవరం ఎడమ ప్రధాన కాలువ ప్యాకేజీ 5, 5ూ పనులకు సంబంధించి అంచనా వ్యయాన్ని రూ. 352.6 కోట్ల నుంచి రూ. 796.66 కోట్లకు సవరిస్తూ కేబినెట్ పరిపాలన అనుమతులు ఇచ్చింది. అగ్రిగోల్డ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టుకు 21 పోస్టులను మంజూరు చేసింది. ఈ కేసుల పరిష్కారానికి మంత్రులతో ఒక సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం నెడ్‌క్యాప్ ద్వారా పలు కంపెనీలకు భూములు లీజుకు ఇచ్చే ప్రతిపాదనలకు కూడా ఆమోదం లభించింది.

**ఇతర కీలక నిర్ణయాలు**

శ్రీ సిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ: తిరుపతి జిల్లా శ్రీ సిటీలో కొత్త ప్రైవేట్ యూనివర్సిటీ ఏర్పాటుకు వీలుగా ఏపీ ప్రైవేట్ యూనివర్సిటీ యాక్ట్-2016 సవరణకు ఆర్డినెన్స్ జారీకి ఆమోదం.

**అంతర్జాతీయ యోగా దినోత్సవం:** జూన్ 7 నుంచి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు రూ.10 కోట్లు మంజూరు.

**భూముల రీ-క్లాసిఫికేషన్:** గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు గ్రామంలోని 25 ఎకరాల 'ట్యాంక్ పోరంబోకు' భూమిని 'గ్రామ కంఠం'గా మార్చేందుకు నిర్ణయం. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని సీఎం ఆదేశించారు.

**టీడీపీ కార్యాలయాలకు భూమి:** అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయాల నిర్మాణానికి 66 ఏళ్ల లీజు ప్రాతిపదికన భూమి కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తంమీద, ఈ కేబినెట్ సమావేశం రాజధాని అమరావతి నిర్మాణాన్ని పరుగులు పెట్టించడం, పర్యాటక రంగానికి కొత్త ఊపునివ్వడం, గ్రామీణ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడం, పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయడం వంటి బహుముఖ లక్ష్యాలతో సాగింది. ఈ నిర్ణయాలు రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రగతిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు

మొదటిపేజీ తరువాయి – 2029 లోక్‌సభ ఎన్నికల కంటే ముందే ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి కసరత్తు చేస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే ఇది సున్నితమైన అంశం కావడంతో ఎలాంటి వివాదాలకు తావులేకుండా రాజకీయంగా ఏకాభిప్రాయం సాధించాలని ప్రభుత్వం యత్నిస్తున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఈ సంప్రదింపుల్లో భాగంగా కేంద్రం ఇప్పటికే తమిళనాడుకు చెందిన డీఎంకేతో పాటు పలు కీలక ప్రాంతీయ పార్టీలతో ప్రాథమిక చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్య 1971 జనాభా లెక్కల ఆధారంగానే చేసి ఉంది. ఆ గడువు ముగియనుండటంతో కొత్తగా పునర్విభజన చేపడితే జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరిగి, జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా నష్టపోతాయనే తీవ్ర ఆందోళనలు ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అందరికీ ఆమోదయోగ్యమైన ఫార్ములాను రూపొందించేందుకు కేంద్రం యత్నిస్తోందని సమాచారం. నిజానికి ఇటీవలే కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన బిల్లును పార్లమెంటు ముందుకు తీసుకువచ్చింది. అయితే ఆ సమయంలో ప్రాంతీయ పార్టీల నుంచి, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఫలితంగా ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై పార్లమెంటులో వ్యతిరేకంగా ఓటు వేయడంతో బిల్లు వీగిపోయింది. దీన్ని దృష్టిలో పెట్టుకునే.. ఈసారి బిల్లును నేరుగా సభలో పెట్టకుండా, ముందుగానే విస్తృత అవగాహన కుదిరిన తర్వాతే తదుపరి అడుగు వేయాలని కేంద్రం భావిస్తోందని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది.

# ఇరాన్ యుద్ధ ప్రభావం తగ్గించేందుకు కేంద్రం చర్యలు

మొదటిపేజీ తరువాయి – ఆకర్షించడమే లక్ష్యంగా సంచలన నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించినట్లు సమాచారం. ఈ ఆర్డినెన్స్ ద్వారా ఆదాయపు పన్ను చట్టాన్ని సవరించనున్నారు. ప్రభుత్వ సెక్యూరిటీల్లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు పెట్టే పెట్టుబడులపై క్యాపిటల్ గెయిన్స్ పన్నును పూర్తిగా రద్దు చేయనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రపతి ఆమోదం లభించిన వెంటనే ఈ కొత్త నిబంధన అమల్లోకి రానుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం విదేశీ ఇన్వెస్టర్లు 12.5 శాతం దీర్ఘకాలిక మూలధన లాభాల (ఎల్‌టీసీజీ) పన్ను చెల్లిస్తున్నారు. 12 నెలల కంటే ఎక్కువ కాలం అట్టిపెట్టుకునే బాండ్లు, లిస్టెడ్ షేర్లపై ఈ పన్ను విధిస్తారు. దీనికి తోడు ప్రభుత్వ బాండ్ల ద్వారా వచ్చే వడ్డీ ఆదాయంపై 20 శాతం విత్‌హోల్డింగ్ పన్ను కడుతున్నారు. గతంలో దీనిపై ఉన్న 5 శాతం రాయితీ రేటును 2023 లోనే కేంద్రం తొలగించింది. అయినా ఈ ఏడాది విదేశీ ఇన్వెస్టర్లు భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.2.5 లక్షల కోట్లు ఉపసంహరించుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలను అడ్డుకునేందుకు పన్ను కోతలు విధించాలనే డిమాండ్లు వచ్చాయి. దేశ విదేశీ మారక నిల్వలను మరింత బలోపేతం చేయడానికి భవిష్యత్తులో మరికొన్ని చర్యలు చేపట్టే అవకాశం ఉంది. ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడానికి మరిన్ని నిర్ణయాలు తీసుకోవచ్చని అధికారిక వర్గాలు అంటున్నాయి. మూలధన లాభాలపై పన్నులను తగ్గించడం గురించి ఇన్వెస్టర్ల అభిప్రాయాలను వినడానికి సిద్ధంగా ఉన్నామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ప్రకటించారు. ఆమె ప్రకటన చేసిన కొద్ది రోజుల్లోనే కేంద్ర మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు రావడం గమనార్హం.

# రాహుల్ 'ఆర్థిక సునామీ' వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి – ప్రకటించవచ్చని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఇవి కేవలం ప్రజల్లో భయాన్ని సృష్టించే ప్రయత్నాలని, భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ సవాళ్లను తట్టుకుని పటిష్ఠంగా ఉందని స్పష్టం చేసింది. బుధవారం కాంగ్రెస్ గిరిజన విభాగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, దేశంలో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, తీవ్రమైన ఆర్థిక సంక్షోభం తప్పదని హెచ్చరించారు. గతంలో ఆర్థిక ఒత్తిళ్ల నుంచి దేశాన్ని కాపాడిన వ్యవస్థలను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ప్రజా వ్యతిరేకతను అణచివేసేందుకు ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించే అవకాశం ఉందని కూడా ఆయన వ్యాఖ్యానించారు. రాహుల్ ఆరోపణలపై బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు. రాహుల్ వ్యాఖ్యలు తప్పు మాత్రమే కాదు, ఇది కచ్చితంగా భయాన్ని వ్యాప్తి చేయడమేనని విమర్శించారు. గత దశాబ్ద కాలంలో ఆర్థిక రక్షణ వ్యవస్థలను బలోపేతం చేశామని పేర్కొన్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగం, వాహన అమ్మకాలు, ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం, భారీ విదేశీ మారక నిల్వలు వంటివి ఆర్థిక పటిష్టతకు నిదర్శనమని పేర్కొన్నారు. సునామీ 2013లో వచ్చిందని, ఇప్పుడు కాదని వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ ఈ దేశంలో వినాశనాన్ని సృష్టిస్తే, బీజేపీ దృఢంగా ముందుకు సాగుతోందని అన్నారు. కేంద్రమంత్రి, జేడీ(యూ) నేత లలన్ సింగ్ స్పందిస్తూ, రాహుల్ గాంధీకి ఆయన నాయనమ్మ ఇందిరా గాంధీ విధించిన 1975 ఎమర్జెన్సీని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. రాహుల్ పదేపదే ఇలాంటి హెచ్చరికలు చేస్తూ అస్థిరత సృష్టించాలని చూస్తున్నారని పలువురు బీజేపీ నాయకులు విమర్శించారు.

# ఇరాన్‌పై యుద్ధం ఆపాల్సిందే

మొదటిపేజీ తరువాయి – ఆమోదించింది. మూడు నెలలుగా సాగుతున్న ఈ అంతర్జాతీయ సైనిక ఘర్షణను ముగించేందుకు ప్రతిపక్ష డెమొక్రాట్లతో పాటు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చెందిన సొంత పార్టీ (రిపబ్లికన్) సభ్యులు కూడా చేతులు కలపడం సిలికాన్ వ్యాలీతో పాటు వాషింగ్టన్ రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. ఈ ఓటింగ్ ఫలితం నేరుగా అధ్యక్షుడు ట్రంప్ దూకుడుకు ఒక గట్టి సవాల్‌గా నిలిచింది. సభలో బుధవారం జరిగిన హోరాహోరీ ఓటింగ్‌లో ఈ తీర్మానానికి అనుకూలంగా 215 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 208 ఓట్లు పడ్డాయి. అయితే, ఈ తీర్మానం సభలో నెగ్గినప్పటికీ, దీని భవిష్యత్తు, తుది అమలుపై ఇంకా అనిశ్చితి కొనసాగుతోంది. ఈ ఓటింగ్ జరగకుండా, తద్వారా ఇరాన్ యుద్ధంపై సొంత ప్రభుత్వంలోనే ఉన్న వ్యతిరేకత బయటపడకుండా చూసేందుకు హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్ తీవ్రంగా శ్రమించారు. రెండు వారాల క్రితం ఈ తీర్మానం ఆమోదం పొందేలా కనిపించినప్పుడు.. స్పీకర్ జాన్సన్ సభా కార్యకలాపాలను అకస్మాత్తుగా నిలిపివేసి కాలయాపన చేశారు. అయినప్పటికీ ప్రజాప్రతినిధులలో పెరుగుతున్న అసంతృప్తిని ఆయన అడ్డుకోలేకపోయారు. ఇరాన్‌తో అమెరికా చేస్తున్న యుద్ధం సుదీర్ఘంగా సాగుతుండటం, మరోవైపు ఈ సంక్షోభాన్ని ముగించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వేగవంతమైన చర్చలు జరపడంలో విఫలం కావడమే ఈ రాజకీయ తిరుగుబాటుకు ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. యుద్ధం ముగింపునకు సంబంధించిన శాంతి ప్రణాళికను (గ్రాఖుఎవ జూశ్రీఖుఅ) ముందుకు తీసుకెళ్లడంలో ట్రంప్ ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో, అటు ప్రజల్లోనూ, ఇటు రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఒకవైపు ఇజ్రాయెల్-లెబనాన్‌ల మధ్య శాంతి చర్చలు ఫలించిన తరుణంలో.. ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యలను సొంత పార్లమెంటే తప్పుబట్టడం ట్రంప్ యంత్రాంగాన్ని ఆత్మరక్షణలో పడేసింది.

# కువైట్ ఎయిర్ పోర్టుపై డ్రోన్ ఇలా పడింది

మొదటిపేజీ తరువాయి – ప్రయాణికులు, సిబ్బంది సహా 63 మందికి పైగా గాయపడ్డారు. దాడి జరిగిన వెంటనే టెర్మినల్ భవనం నిప్పుల గోళంగా మారి, పైకప్పు కొంతభాగం కూలిపోయింది. ఈ భయానక దృశ్యాలు సర్వైలెన్స్ వీడియోలో రికార్డ్ అయ్యాయి. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగిన డ్రోన్ దాడికి సంబంధించిన సర్వైలెన్స్ ఫుటేజీని ఆ దేశ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ దాడిని 'ఇరాన్ నేరపూరిత దురాక్రమణ'గా కువైట్ తీవ్రంగా ఖండించింది. కువైట్ జనరల్ డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఈ వీడియోను 'ఎక్స్' సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ చేసింది. జూన్ 3న టెర్మినల్ 1పై జరిగిన ఈ దాడి దృశ్యాలను పంచుకుంది. వీడియోలో, డ్రోన్ భవనాన్ని ఢీకొట్టిన వెంటనే టెర్మినల్ పైకప్పు కూలిపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ దాడి వల్ల ప్రాణ నష్టంతో పాటు, తీవ్ర గాయాలు, భారీ ఆస్తి నష్టం జరిగిందని పేర్కొంది. పలు శత్రు డ్రోన్లు తమ పౌర సౌకర్యాలను లక్ష్యంగా చేసుకున్నాయని కువైట్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మండిపడ్డారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. దాడి కారణంగా ఎయిర్‌పోర్ట్‌ను తాత్కాలికంగా మూసివేసి, ఇతర టెర్మినల్స్ నుంచి విమాన రాకపోకలను పునరుద్ధరించారు. అయితే, ఈ ఆరోపణలను ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) తీవ్రంగా ఖండించింది. కువైట్ విమానాశ్రయాన్ని తాము లక్ష్యంగా చేసుకోలేదని స్పష్టం చేసింది. ఇరాన్ క్షిపణులను అడ్డుకునే ప్రయత్నంలో విఫలమైన అమెరికాకు చెందిన పేట్రియాట్ క్షిపణి పనిచేయకపోవడం వల్లే కూలిపోయిందని, దానివల్లే నష్టం జరిగిందని ఇరాన్ ప్రతివాదన చేస్తోంది. ఇరాన్ వాదనను అమెరికా సెంట్రల్ కమాండ్ తోసిపుచ్చింది. ఇది కచ్చితంగా ఉద్దేశపూర్వకంగా చేసిన దాడేనని పేర్కొంది. ఈ దాడితో ఏప్రిల్‌లో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి తీవ్ర విఘాతం కలిగినట్లయింది.

# ఇండియా కూటమికి డీఎంకే దూరం.. కాంగ్రెస్ వెన్నుపోటు కారణంగానే!



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం మారిన రాజకీయ పునరేకీకరణల నేపథ్యంలో ఇండియా కూటమికి స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే దూరం జరగాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది. ఈ నెల 8న ఢిల్లీలో జరుగనున్న ఇండియా కూటమి సమావేశానికి హాజరు కారాదని డీఎంకే నిర్ణయించుకున్నది. దీంతో ఇండియా కూటమికి నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్‌తో ఆ పార్టీ సంబంధాలు మరింత బీటలు వారుతున్నట్టు తెలుస్తున్నది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి సంపూర్ణ మెజారిటీ రాని నేపథ్యంలో అత్యధిక స్థానాలు గెలుచుకున్న టీవీకేను గవర్నర్ ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఆ ఎన్నికల్లో డీఎంకేతో పొత్తు పెట్టుకొని పోటీచేసిన కాంగ్రెస్ ఆ తరువాత ప్రభుత్వ ఏర్పాటులో టీవీకేకు మద్దతు పలికింది. ఈ పరిణామం డీఎంకే నేతలకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. కాంగ్రెస్ తమను మోసం చేసి వెన్నుపోటు పొడిచిందని డీఎంకే నేతలు బహిరంగంగానే విమర్శలు చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం దశాబ్దాల తమ స్నేహానికి తూట్లు పొడిచిందని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌తో బంధాన్ని తెంచుకున్న నేపథ్యంలో పార్లమెంట్‌లో తమకు వేరుగా సీట్లు కేటాయించాలని డీఎంకే ఎంపీ కనిమొళి ఇటీవల లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాశారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనుసరించాల్సిన సంయుక్త వ్యూహంపై చర్చించేందుకు ఇండియా కూటమి నేతలు ఈ నెల 8న దేశ రాజధానిలో సమావేశం కానున్నారు. కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరుగనున్న ఈ సమావేశానికి ఇండియా కూటమిలోని 15 పార్టీల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమిలోని రెండు ప్రధాన భాగస్వాములైన తృణమూల్, డీఎంకే పార్టీలు ఓటమి పాలైన నేపథ్యంలో ఈ సమావేశం జరుగనుండటంతో ప్రాధాన్యం సంతరించుకున్నది.

## టిటిడి బ్రహ్మ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిమూలం





**వరదయ్యపాలెం జూన్ 4(శ్రీ చక్ర):** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన టిటిడి ఆలయం శ్రీ కళ్యాణ వెంకటేశ్వరని వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఈరోజు ఉదయం జరుగుతున్న రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న సత్యవేడు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం వారి తనయులు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్, నారాయణవనం జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ ని ఘనంగా ఆహ్వానిస్తున్న టీటీడీ ఉన్నత అధికారుల బృందం, భక్తులు పాల్గొన్నారు

## వేముల చలపతికి ఘన శ్రద్ధాంజలి

నివాళులర్పించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం





**వరదయ్యపాలెం, జూన్ 4(శ్రీచక్ర):** ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ వేముల నాగార్జున వారి తండ్రి వేముల చలపతి మరణం పట్ల పలువురు ప్రముఖులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వేముల చలపతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. వేముల చలపతి మరణం బాధాకరమని పేర్కొన్న ఎమ్మెల్యే ఆదిమూలం, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. చలపతి గారు సాదాసీదా జీవన విధానంతో అందరి మన్ననలు పొందారని, ఆయన సేవలు, వ్యక్తిత్వం చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నాయకులు, పాత్రికేయులు, అభిమానులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని వేముల చలపతికి ఘనంగా నివాళులర్పించారు.

## కేశవరం మాజీ సర్పంచ్ రమణమ్మ కు ఘనంగా అంత్యక్రియలు



**కోట : జూన్ 4 (శ్రీ చక్ర):** కోట మండలం కేశవరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీరామ్.రమణమ్మ 75 బుధవారం మృతి చెందారు.ఆమె 2001 నుంచి 2006 వరకు కేశవరం గ్రామపంచాయతీకి సర్పంచ్ గా పనిచేసే అందరి మన్ననలు పొందిన ఘనత ఉంది. అంతేకాకుండా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆ పంచాయతీలో చేయడం జరిగింది.ఆమె మృతి చెందడంతో కేశవరం పంచాయతీ ప్రజలు తీవ్రంగా ఆవేదనకు గురయ్యారు.శ్రీరామ్ రమణమ్మ అప్పట్లో పంచాయితీలో అభివృద్ధి పనులు చేయడం ద్వారా 2019లో ఆమె కోడలు శ్రీరామ్ కృష్ణ స్వామి కేశవరం పంచాయతీ సర్పంచ్ గా గెలిచి అభివృద్ధి పనుల్లో ముమ్మరంగా కొనసాగారు.ఈ నేపథ్యంలో కేశవరం మాజీ సర్పంచ్ శ్రీరామ్. రమణమ్మ భౌతికాయానికి పలువురు ముఖ్య నేతలు విద్యానగర్ కు చెందిన సీనియర్ టిడిపి నాయకులు వాకా. విజయభాస్కర్ రెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు నరమాల వెంకట రమణయ్య,తదితర సీనియర్ రాజకీయ నాయకులు, గూడూరు డివిజన్ స్థాయిలో ఉన్న పలువురు ఆమె భౌతికాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ రమణమ్మ మృతి చెందడంతో మరి ఎంతోమంది అక్కడికి చేరుకుని ఆమె కుమారుడు శ్రీరామ్ గురుస్వామి, చిట్టీడు సొసైటీ మాజీ చైర్మన్ ఉలవకాయల.ప్రసాద్,శ్రీరామ్ సురేంద్ర లను పరామర్శించారు. అంతేకాకుండా శ్రీరామ్ రవణమ్మ అంత్యక్రియలకు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కమనీయం కడు రమణీయం శ్రీ సీతారాముల కళ్యాణం



**కోట : జూన్ 4 (శ్రీ చక్ర):** నెల్లూరు జిల్లా కోట మండల కేంద్రంలోని శ్యామసుందరపురంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి హైమావతమ్మ లావణ్య మధు కిరణ్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతాచార్యులు శ్రీ వైఖానస ఆగమోక్తంగా కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు.గంధం శ్రీనివాసులు నిర్మలమ్మ శరవణ రాధ దంపతులు పూజా కర్తలుగా వ్యవహరించారు.కార్యక్రమంలో అరసి నరేష్ శర్మ,సుబ్రహ్మణ్యం రెడ్డి,కృష్ణయ్య,చంద్ర ప్రసాద్ నాయుడు,బాలు,సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందపల్లి లో ముమ్మరంగా టీడీపీ నాయకులు పర్యటనలు



**కోట : జూన్ 4 (శ్రీ చక్ర):** కోట మండలం కొత్తపట్నం పంచాయతీ గోవిందపల్లి గ్రామంలో పర్యటించిన తెలుగుదేశం పార్టీ నాయకులు సీనియర్ నాయకులు ఉప్పల బాలకృష్ణ,తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇన్నమాల అనొక్,కోట మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు 33వ యూనిట్ ఇంచార్జ్ తిరుమూరు మురళి,బీసీ సీనియర్ నాయకులు చెన్నపట్నం. శ్రీనయ్య,165 వ బూత్ ఇంచార్జ్ దక్షాది బాబు,పంచాయతీ గ్రామ ఇంచార్జ్ తిరుమూరు చంద్రశేఖర్ గారు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం(ఎన్ డి ఏ) ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతి పథకం ప్రజలకు అందుతున్నాయా లేదా... గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలుంటే మాకు తెలియపరిస్తే,ఆ సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ గారి దృష్టికి తీసుకుని వెళ్లి,ఆయన ఆధ్వర్యంలో ఆ సమస్యలను పరిష్కరిస్తామని తెలియపరిచారు.ఇదేవిధంగా కొత్తపట్నం పంచాయతీలోని ప్రతి గ్రామంలో పర్యటించి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు గురించి,ఎన్ డి ఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం, డాక్టర్ పాశం సునీల్ కుమార్ గారి నేతృత్వంలో గూడూరు నియోజకవర్గం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో తెలియజేస్తామని తిరుమూరు మురళి గారు తెలిపారు.

# టిడిపి అభ్యర్థి ఎంపీపీగా ఎంబేటీ. శశి ఎంపిక

ఎంపీటీసీ ఎన్నికల్లో రాజకీయ మలుపులు తిప్పిన గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్..,

కోట టిడిపి నాయకులను శభాష్ అంటూ అభినందించిన గూడూరు ఎమ్మెల్యే పాశం..,





**కోట:జూన్ 4 (శ్రీ చక్ర):** కోట ఎంపీపీగా వంజివాక ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థి ఎంబేటి. శశి ఎన్నికయ్యారు.గురువారం ఎన్నికల అధికారి,డి ఎల్ డి ఓ వాణి,ఎన్నికల పరిశీలకులు గూడూరు జాయింట్ కలెక్టర్ మొగిలి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు.కోటమండలంలో ఎంపీపీ దాసరి అంజమ్మ మృతి చెందడంతో ఎంపీపీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది.అనంతరం మొత్తం 16 మంది ఎంపీటీసీలు ఉండగా ఇద్దరు ఎంపీటీసీలు మృతి చెందారు.మిగిలిన 14 మంది ఎంపీటీసీ లలో ఏడు మంది టీడిపి ఎంపీటీసీలు హాజరు అయ్యారు.వైసీపీ ఎంపీటీసీ లు 5 మంది హాజరు కాగ ఇద్దరు గైర్హాజరయ్యారు.వైసీపీ తరపున ఎంపీపీ అభ్యర్థి ఎంబేటి హిమబిందు,గూడలి 2 ఎంపిటిసి మండిగ.రామమ్మ లు హాజరు కాకపోవడం విశేషం.టిడిపి అభ్యర్థిని ఏంబేటి శశిని ఎంపీటీసీ సంసుద్దీన్ బలపరచగా బిట్టు 2 ఎంపీటీసీ షేక్ మొబీన్ బలపరిచారు.ఎన్నికల అధికారి ఎంబేటి శశిని ఎంపీపీ అభ్యర్థిగా ప్రకటించి,ఎన్నికైన ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా ఎంబేటీ శశి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఎంపిపి గా కూడా బాధ్యతలు చేపట్టారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల పార్టీ అని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు.ఈసందర్భంగా గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడం సబబు.అంతేకాకుండా చిల్లకూరు దశరథరామిరెడ్డి ఎన్నికలకు ముందు పార్టీలోకి వచ్చారని, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఒకటిన్నర సంవత్సరం క్రితం పార్టీలో చేరారని వారిద్దరు ద్వారా ముగ్గురు ఎంపీటీసీలు వచ్చాయన్నారు.టిడిపికి అంతకు ముందు ముగ్గురు ఎంపీటీసీలు గెలుచుకోవాలని ఉందన్నారు.మెజార్టీ ఎంపీపీ అభ్యర్థిగా ఏంబేటి శశి ఎంపీపీగా ఎన్నిక కావడం చాలా సంతోషదాయకం అన్నారు.ఈఎన్నికవల్ల తెలుస్తుందని కూటమి ప్రభుత్వంపై ఉన్న మక్కువ తోనే ప్రజలు మాపక్షాన ఉందని తెలిసిపోతుంది అన్నారు.ఇలాగే అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో అత్యధిక మెజార్టీతో మన అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏమ్. వెంకటేశ్వర్లు,తాహసిల్దార్ కటారి. జయ జయ రావు, డి ఎల్ డి ఓ వాణి రెడ్డి,ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్,సూపర్డెంట్ శివకుమార్,సీఐ కిషోర్ బాబు,ఎస్సై పవన్ కుమార్,నాయకులు పలగాటి భాస్కర్ రెడ్డి,షేక్ జలీల్ అహ్మద్,నెల్లూరు మోహన్ రెడ్డి,నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,చిల్లకూరు దశరథ రామిరెడ్డి,కోకర్ల మధు యాదవ్,ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ మేరిగ మురళి,పలగాటి సంపత్ కుమార్ రెడ్డి,చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి,కోట ,వాకాడు, చిట్టమూరు,చిల్లకూరు, గూడూరు,పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విద్యావంతురాలు ఎంబేటీ.శశి ఎంపిపి గా ఎంపిక

ఎంపీపీ ఎన్నిక లో మలుపులు తిప్పిన గూడూరు ఎమ్మెల్యే పాశం....,

ఎంబేటీ.శశిని ఎంపీపీగా చేయాలని మరెన్నో సాహసాలు చేసిన తీర ప్రాంత డైనమిక్ లీడర్ చిల్లకూరు.దశరథ రామిరెడ్డి..,



**కోట : జూన్ 4 (శ్రీ చక్ర):** కోట మండలంలో నూతన ఎంపీపీగా ఎన్నికలను నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికలకు ఏడు మంది టీడీపీ ఎంపీటీసీలు హాజరు కాగా వైసీపీ ఎంపీటీసీలు ఐదు మంది హాజరయ్యారు.మొత్తం ఎంపీటీసీలు 16 ఉండగా వారిలో ఇద్దరు మృతి చెందడం జరిగింది. ఇకపోతే 14 ఎంపీటీసీలకు ఎన్నికలు నిర్వహించడంతో వైసీపీకి చెందిన ఇద్దరు ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు. అయితే ఏడు మంది టిడిపి ఎంపీటీసీలు ఐదు మంది వైసీపీ ఎంపీటీసీలు ఎన్నికలకు రావడం జరిగింది.టిడిపి ఎంపీటీసీలు మెజారిటీ ఉండడంతో ఎన్నికల అధికారిణి వాణి రెడ్డి,జాయింట్ కలెక్టర్ మొగిలి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎంబేటి.శశిని ఎంపీపీగా ఎన్నుకుని ధ్రువీకరణ పత్రాన్ని అందజేయడం జరిగింది. అంతేకాకుండా ఎంపీపీగా ఎంబేటీ. శశి బాధ్యతలు కూడా చేపట్టడం జరిగింది.ఏంభేటీ శశి ని ఎంపీపీగా ఎంపిక చేయాలని ఉద్దేశంతో తీర ప్రాంతానికి చెందిన డైనమిక్ లీడర్ చిల్లకూరు దశరథ రామరెడ్డి పపట్టువీడని విక్రమార్కునిగా ఎంపీటీసీ ఎన్నికల విధానంలో మలుపులు తిప్పి ఎట్టకేలకు ఎంబేటి.శశి ని ఎంపీపీగా ఎన్నుకునే విధంగా రాజకీయం చేసి ఘనత దక్కించుకోవడం జరిగింది.అయితే ఈ ఎన్నికల్లో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కోట టిడిపి నాయకులకు మరెన్నో సూచనలు,సలహాలను అందజేసి సరైన మార్గంలో నడిపించి ఎంపీపీగా టిడిపి అభ్యర్థిని గెలుచుకునే విధంగా రాజకీయం చేసి అందరి మన్ననలు పొందడం జరిగింది. దీంతో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఎంపీపీ ఎన్నికలకు నిరంతరం కృషిచేసిన కోట టిడిపి నాయకులు తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్,చిల్లకూరు దశరథరామిరెడ్డి,నెల్లూరు మోహన్ రెడ్డి,నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,కోకర్ల మధు యాదవ్,మాణికల పవన్,పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి, సిద్ధవరం సర్పంచ్ భర్త ఇంగిలాల.రామయ్య,తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలకు, అభినందనలు తెలియజేశారు. ఎంపీపీగా ఎంపికైన ఎంబేటి.శశి విద్యావంతురాలు.ఆమె ఇప్పటికీ రెండు దఫాలు ఎంపీటీసీలుగా ఉన్నారు.ఆమె డిగ్రీ బీకాం విద్యను పూర్తి చేశారు.అనంతరం ఎంపీపీగా ఎన్నికైన ఎంబేటీ.శశి మాట్లాడుతూ తమను ఎంపీపీగా ఎంపికకు కృషి చేసిన గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్, చిలుకూరు దశరథ రామిరెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్ జిలీల్ అహ్మద్, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి,కోకర్ల మధు యాదవ్,తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలకు అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా ఎంపీపీగా తన బాధ్యతను ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రజాస్వామ్యం గెలిచిన రోజు

ప్రజల ఆశీస్సులే ప్రభుత్వానికి శ్రీరామరక్ష.

రెండేళ్ల విజయోత్సవంలో మంత్రి సుభాస్ తండ్రి సత్యం





**రామచంద్రపురం, జూన్ 4 (శ్రీచక్ర):** రామచంద్రపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా తీర్పుదినం సందర్భంగా కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకొని ప్రజాస్వామ్య విజయాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాస్ తండ్రి సత్యం మాట్లాడుతూ, సరిగ్గా రెండేళ్ల క్రితం ఇదే రోజున ఆంధ్రప్రదేశ్ ప్రజలు విధ్వంసకర, కక్షపూరిత పాలనకు ముగింపు పలికి ప్రజాస్వామ్యానికి పట్టం కట్టారని అన్నారు. ప్రజల ఆకాంక్షలు, అభివృద్ధి పట్ల ఉన్న ఆశయాలు ఘన విజయం సాధించిన చారిత్రాత్మక రోజు ఇదని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, రాజధాని లేని పరిస్థితికి రాష్ట్రాన్ని నెట్టివేసి అభివృద్ధిని పూర్తిగా అడ్డుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. “మా రాజధాని అమరావతి” అని ప్రతి ఆంధ్రుడు గర్వంగా చెప్పుకునే రోజులు సీఎం చంద్రబాబు తీసుకొచ్చారని అన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసిందని, సంక్షేమం-అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని చూసి వైసీపీ నేతలు తట్టుకోలేక అసత్య ప్రచారాలు, విష ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలనా అనుభవం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులు కలిసి రాష్ట్ర పునర్నిర్మాణానికి బలమైన పునాది వేశాయని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ,సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా జన రంజిక పాలన అందిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పు కూటమి ప్రభుత్వ బాధ్యతను మరింత పెంచిందని, రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపడానికి ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని సత్యం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సహకారం, ఆశీర్వాదాలు నిరంతరం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తర్లంపూడి గ్రామసభలో సమస్యలు వెల్లువ

మంచినీటి సమస్య పరిష్కారం కోసం గ్రామ ప్రజలు డిమాండ్.

త్వరలో గ్రామ సమస్యలు పరిష్కారం తాసిల్దార్ ఠాగూర్.






**కాజులూరు, జూన్ 4 (శ్రీచక్ర):** కాజులూరు మండలం తర్లంపూడి గ్రామంలో గల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఏపీ కౌలు రైతుల సంఘం, ఆ గ్రామ ప్రజల సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలో పలు సమస్యలు కాజులూరు మండల తాసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ , ఎంపీడీవో జె రాంబాబు ల దృష్టికి తీసుకువెళ్లారు. ఈసందర్భంగా ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు వళ్ళు రాజాబాబు, ఎం రాజశేఖర్ మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని అలాగే మురుగు డ్రైన్లు ఏర్పాటు చేయాలని స్మశాన వాటికలో షెడ్డు నిర్మించాలని లో వోల్టేజ్ సమస్త పరిష్కరించాలని ఉపాధ కూలీలసమస్యలను పరిష్కరించాలని కౌలు రైతులకు భూయజమానితో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఎరువులు పురుగు మందుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రజల సమక్షంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు ఈ సమస్యలపై తాసిల్దార్ రవీంద్ర ఠాగూర్ మాట్లాడుతూ సాధ్య మైనింగ్ త్వరగా ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వీరబోయిన త్రిమూర్తులు చొల్లంగి చిన్న అప్పారావు పెంకె వీర వెంకటరమణ వీర వెంకటరమణ గుత్తుల పెంటయ్య పిల్లి సూర్యనారాయణ వీరబోయిన మాసరమ్మ వీరబోయిన నూకాలమ్మ గుత్తులు వెంకటలక్ష్మి పెంకే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం వైఫల్యాలకు నిరసనగా వైసిపి శ్రేణులు ఆందోళన.

గొల్లపాలెంలో టిడిపి మేనిఫెస్టో ప్రతులను దగ్ధం చేసిన వైసీపీ శ్రేణులు.






**కాజులూరు, జూన్ 4 (శ్రీచక్ర):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం అవలంబించే వైఫల్యాలను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆందోళనలు చేపట్టారు. ఈమేరకు గురువారం కాజులూరు మండలం గొల్లపాలెంలో కాజులూరు మండల కన్వీనర్ పిల్లి కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసగించినందుకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామచంద్రపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలను నమ్మించి మోసగించిందని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాజులూరు జడ్పీటీసీ వనుం వెంకట సుబ్బారావు, వైయస్సార్సీపి శ్రేణులు వాసు రెడ్డి, కొప్పుల సత్తిబాబు,పోతురాజు బాబురావు, మాదిరెడ్డి పృథ్వీ రాగ్, రేవు నాగేశ్వరరావు, పోతు శ్రీనివాసు, పోల్నాటి రాంబాబు, పిల్లి నాగరాజు, నిమ్మితి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల పాలనలో కూటమి సంబరాలు వైసిపి నిరసన, ఆందోళనలు

అభివృద్ధి సంక్షేమం తమ పార్టీ నైజం అంటూ కూటమి.

అలాంటిదేమీ లేదంటూ వైసీపీ విమర్శలు.

రామచంద్రపురంలో ఇరు పార్టీలు ప్రజల్లోకి గళం.



**రామచంద్రపురం.జూన్ 4( శ్రీచక్ర):** రెండేళ్ల కూటమి ప్రభుత్వం పాలనలో కూటమి శ్రేణులు కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకుంటూ తమ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిందంటూ ప్రచారం హోరెత్తిస్తుండగా,మరోపక్క రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేశారంటూ నాడు చంద్రబాబు టిడిపి తరఫున విడుదల చేసిన మేనిఫెస్టో ప్రతులను దగ్ధం చేసి వైసీపీ శ్రేణులు నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర ప్రజలకు తమ గళాన్ని వినిపిస్తున్నారు. ఈ మేరకు గురువారం కూటమి పార్టీ శ్రేణులు, వైసిపి శ్రేణులు, తమ తమ గళాన్ని రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు వినిపించారు. ముఖ్యంగా రామచంద్రపురం పట్టణంలో గురువారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం , కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఆయా పార్టీల శ్రేణులతో కేకును కట్ చేసి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో విజయోత్సావం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకుని స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వం రెండేళ్ల పాలల్లో ప్రజలకు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వైసిపి కుట్రపూరిత ప్రచారాలు చేస్తుందంటూ ఓ రేంజ్ లో విరుచుకుపడి గతంలో వైసిపి పార్టీ ద్వారానే రాష్ట్రానికి కనీసం రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేసిందని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ప్రస్తుతం తమ నాయకుడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చి తీర్చిదిద్దేందుకు పనుల వేగవంతంగా కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. దీంతో ఈ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి , సంక్షేమాన్ని చూసి వైసిపి జీర్ణించుకోలేకపోతుందని హాలో ఆరోపణలు గురువారం కూటమి పార్టీ శ్రేణుల ఆరోపించారు. ఇదిలా ఉండగా రామచంద్రపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో గత రెండు రోజుల నుండి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని ప్రచారం చేస్తూ తమ గళాన్ని వినిపిస్తున్నారు. బుధవారం రామచంద్రపురం




పట్టణంలో పార్టీ కార్యాలయం వద్ద రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆయన తనయుడు ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ నియోజకవర్గం వైసీపీ పార్టీ శ్రేణులతో భారీ సమావేశం ఏర్పాటు చేసి కూటమి పార్టీ రెండేళ్ల పాలనలో వైసిపి శ్రేణుల పట్ల అవలంబించిన తీరుతోపాటు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో కనీసం వృద్ధులకు పెన్షన్లు కానీ, గూడులేని ప్రజలకు ఇళ్ళపట్టాలు గానే ఇంటి నిర్మాణాలు గానీ ఇచ్చే ప్రయత్నమే చేయలేదని విమర్శలు గుప్పించారు. ఇలాంటివన్నీ తమ నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాం లోనే జరుగాయని చెప్పుకొచ్చారు.అలాగే గురువారం కాజులూరు మండలం గొల్లపాలెంలో కాకినాడ -కోటిపల్లి ప్రధాన రహదారిలో రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద భారీగా వైసీపీ శ్రేణులు చేరి కోటకు ప్రభుత్వం రెండేళ్ల పాలల్లో ప్రజా వ్యతిరేక విధానంలో ఎండ కొడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు అంటూ నాడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన మేనిఫెస్టో ప్రజలను సైతం దగ్ధం చేసి తమ నిరసన గళాన్ని విప్పి ఆందోళన చేపట్టే ప్రజలకు వినిపించారు. ఏది ఏమైనాపటికి గత రెండేళ్ల పాలల్లో కూటమి ప్రభుత్వం ఓరేంజ్ లో అభివృద్ధి సంక్షేమం చేసిందని చెప్పుకుంటుంటే, అలాంటిదేమీ జరగలేదని వైసీపీ శ్రేణులు తమ నిరసనగలాళాన్ని వినిపించి ప్రజల్లోకి తమ తమ పార్టీల అది నేతల పిలుపుమేరకు ప్రజల్లోకి వెళ్తున్నారు. ఏది ఏమైనా రానున్న స్థానిక సంస్థల్లో తమ ఆధిపత్యాన్ని చూపించుకునేందుకే అటు కూటమి ప్రభుత్వం ,ఇటు వైసిపి శ్రేణులు తమ గళాలను వినిపిస్తున్నాయని రాజకీయ ప్రముఖులతోపాటు ప్రజల సైతం పేర్కొంటున్నారు.

# విజయం గమ్యం కాదు.. ఉన్నత లక్ష్యాలకు తొలి అడుగు: కలెక్టర్ రాజకుమారి

సబ్జెక్టుపై పట్టు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతోనే శిఖరాగ్రాలకు చేరుకోవాలి

ప్రతిభావంతులైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఘన సత్కారం




**నంద్యాల, జూన్ 04 (శ్రీచక్ర):** ఒక విజయం వద్దే ఆగిపోకుండా, దానిని మరిన్ని విజయాలకు పునాదిగా మలుచుకుని ఉన్నత లక్ష్యాల సాధన దిశగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, కళాశాలల్లో పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ప్రశంసాపత్రాలు, మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వారి విజయాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన విజయాలు కేవలం పరీక్షల ఫలితాలకు మాత్రమే పరిమితం కాకుండా, భవిష్యత్ జీవితానికి బలమైన పునాది కావాలని ఆకాంక్షించారు. గురుకుల విద్యాసంస్థల్లో చదివి పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన 12 మంది, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన 13 మంది విద్యార్థులతో పాటు ఏపీ మోడల్ స్కూల్, బీసీ వెల్ఫేర్ విద్యాసంస్థలకు చెందిన మరో ఐదుగురు విద్యార్థులను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం విద్యా, ఉద్యోగ రంగాల్లో పోటీ తీవ్ర స్థాయికి చేరుకుందని, కేవలం మార్కులు సాధించడం మాత్రమే కాకుండా సబ్జెక్టుపై లోతైన అవగాహన, విశ్లేషణాత్మక దృష్టి, నిరంతర అధ్యయన తపన అవసరమని పేర్కొన్నారు. బట్టీ పట్టే విధానానికి బదులుగా ప్రతి అంశాన్ని అర్థం చేసుకుంటూ నేర్చుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ప్రశ్నించే విద్యార్థే నిజమైన విద్యార్థి అవుతాడని, జిజ్ఞాసే విజయానికి మూలమని చెప్పారు. విద్యార్థులు సమాజంలో జరుగుతున్న పరిణామాలు, దేశ-విదేశాల్లో




చోటుచేసుకుంటున్న మార్పులపై అవగాహన పెంపొందించుకోవాలని, నిరంతరం తమ జ్ఞానాన్ని నవీకరించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. విద్యలో విజయం సాధించినప్పటికీ వినయాన్ని కోల్పోకూడదని, అపజయాలు ఎదురైనప్పుడు నిరాశ చెందకుండా వాటిని పాఠాలుగా స్వీకరించి మరింత బలంగా ఎదగాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టం, త్యాగాలు విద్యార్థుల విజయాలకు పునాది కావాలని, వారి ఆశయాలను సాకారం చేయాలనే బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందన్నారు. స్వీయ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం జీవితంలో ఉన్నత శిఖరాలకు చేర్చగలవని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు హాబీలు, క్రీడలు, లైఫ్ స్కిల్స్‌ను అలవర్చుకోవాలని, పుస్తక పఠనం, మొక్కల పెంపకం, ఈత, కరాటే వంటి కార్యకలాపాలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని వివరించారు.లి లిఅలాగే నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్యల పరిష్కార సామర్థ్యం వంటి సాఫ్ట్ స్కిల్స్ ఆధునిక ప్రపంచంలో అత్యంత కీలకమని తెలిపారు. తమతో పాటు వెనుకబడిన సహ విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారికి మార్గదర్శనం చేయడం ద్వారా సామాజిక బాధ్యతను చాటాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. వ్యక్తిగత విజయంతో పాటు సమాజాభివృద్ధికి కూడా తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, బాధ్యతాయుత పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాలను మరింత ఉన్నత లక్ష్యాలకు పునాదిగా మలుచుకుని జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పిల్లల విజయాల వెనుక తల్లిదండ్రులు అందించిన సహకారం, ఉపాధ్యాయులు అందించిన మార్గదర్శకత్వం అమూల్యమని పేర్కొంటూ వారందరికీ కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం మానిఫెస్టో దగ్ధం

వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి






**కర్నూలు, జూన్ 4 (శ్రీచక్ర):** చంద్రబాబు మోసాలను ఎండగడుతూ కర్నూలులో వైఎస్ఆర్సీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం కర్నూలు జోహరాపురం సెంటర్ వద్ద వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మానిఫెస్టోను దగ్ధం చేసి ఆందోళన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా అన్ని వర్గాలను చంద్రబాబు ప్రభుత్వం మోసం చేసిందని ఎస్వీ మోహన్ రెడ్డి మండిపడ్డారు. విద్యార్థులకు మహిళలకు నిరుద్యోగులకు, రైతులను వెన్నుపోటు పొడిచారు. రెండేళ్ల అయిన విద్యార్థుల ఫిజు రియింబర్స్మెంట్ బకాయిలు నాలుగు వేలు కోట్ల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చంద్రబాబు కుట్రలకు కేసులకు భయపడకుండా వచ్చే మున్సిపల్, స్థానిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని చంద్రబాబు ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని తెలిపారు. మెగా డిఎస్సీ పేరుతో ఉద్యోగార్థులను దగా చేశారని స్పోర్ట్స్ కోటాలో డిఎస్సీ పోస్టులను అమ్ముకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఎస్వీ విజయ మనోహరి తదితరులు పాల్గొన్నారు.

# అద్దె చెల్లించని మున్సిపల్ షాపులు సీజ్

అద్దె చెల్లించని దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశం



**కర్నూలు, జూన్ 4 (శ్రీచక్ర):** నగరపాలక సంస్థకు చెందిన షాపులను లీజుకు తీసుకుని అద్దెలు చెల్లించకుండా బకాయిలు పెంచుతున్న దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వాటిని సీజ్ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. గురువారం ఆయన కల్లూరు, రైల్వే స్టేషన్, ఎన్ఆర్ పేట, కొత్తపేట ప్రాంతాల్లో ఉన్న మున్సిపల్ షాపులను పరిశీలించారు. కొంతమంది లీజుదారులు షాపులను ఇతరులకు అద్దెకు ఇచ్చి అధిక మొత్తంలో వసూలు చేసుకుంటూ, కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన అద్దెలను నిర్లక్ష్యం చేయడంపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ విధానం సరైనది కాదని లీజుదారులను హెచ్చరించారు. ప్రతి నెల 10వ తేదీలోపు అద్దెల వసూళ్లు పూర్తి చేయాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. కార్పొరేషన్ నిర్వహణ వ్యయాలు, ప్రజా సేవల నిర్వహణకు అద్దె ఆదాయం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అద్దెల చెల్లింపులో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. మొండి బకాయిదారులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని, అవసరమైతే షాపులను సీజ్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కమిషనర్ సెట్కూర్ కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. అక్కడ అల్పాహారం చేస్తున్న ప్రజలతో మాట్లాడి ఆహార నాణ్యత, పరిశుభ్రత, సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ నిర్వహణ, పరిశుభ్రత పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్ఐలు రాజు, భార్గవ్, శానిటేషన్ ఇంస్పెక్టర్ కుర్మయ్య, అడ్మిన్లు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 46 మంది అభ్యర్థుల ఎంపిక



**రామచంద్రపురం, జూన్ 4( శ్రీచక్ర):** రామచంద్రపురం పట్టణంలో ఉపాధిభవన్లో నిర్వహించిన 44వ జాబ్ మేళాలో ఏ జి ఇండస్ట్రీస్ కు 20, డైకిన్ కంపెనీకి 13, బ్లింక్ ఇట్ కంపెనీ 6, టాటా ఎలక్ట్రానిక్స్ 3, ఫాక్స్ ఖాన్ 2 , ఈ ప్యాక్ 1, ఎన్ఎస్ఎస్ 1 చొప్పున మొత్తం 46 మంది అభ్యర్థులు ఎంపిక జరిగింది. హెచ్ఆర్ ప్రతినిధులైన నవీన్ కుమార్, గంగరాజు ఆధ్వర్యంలో ఈ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులందరూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఉపాధి అధినేత రామ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచ పర్యావరణ పరిరక్షణ

ఆవశ్యకత ను వివరించిన కళాకారు లు



**మార్కాపురం జూన్ 4 (శ్రీ చక్ర):** మార్కాపురం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఆఫీస్ నెల్లూరు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వారి ఆదేశానుసారం, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నుండి సంపద సేకరణ, ప్లాస్టిక్ నివారణ, చెట్ల ఆవశ్యకత బట్టతో తయారుచేసిన సంచులను వాడాలి, వంటి అంశాల గురించి, నవ్య ఫోక్ అర్ట్స్ కళాజాత వారు జానపద గేయాల ద్వారా, మ్యాజిక్ షో ద్వారా, నాటిక ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాలు మార్కాపురం నందలి బస్టాండ్ వద్ద మరియు గడియారం సెంటర్ వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు వై రవిశంకర్, రామాంజనేయులు, మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ళు.కార్యక్రమంలో పాల్గొన్న అన్నా హామీల అమలులో కూటమి ఘోర వైఫల్యం




**మార్కాపురం జూన్ 4 ( శ్రీ చక్ర):** మార్కాపురం సూపర్ సిక్స్ పేరిట ఎన్నో హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికొదిలి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని.గిద్దలూరు.మాజీ.ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గారు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మార్కాపురం పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లి గడియారం సెంటర్ లో వైఎస్సార్ విగ్రహం వద్ద ప్లే కార్డులతో నిరసన ప్రదర్శన చేశారు.రైతులకు గిట్టుబాటు ధరలు లేకుండా చేసి,డిఎస్సీలో అవకతవకలు చేసి అర్హులకు మొండి చేయి చూపారని విమర్శించారు.ఎన్నికల ముందు బూటకపు హామీలిచ్చి అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు.ప్రజా వ్యతిరేక.విధానాలను.నిరసిస్తూ,చంద్రబాబు. వెన్నుపోటుపై.నినాదాలు.చేశారు.అనంతరం వైఎస్సార్సీపీ శ్రేణులు కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో ప్రతులను చించి నిరసన తెలిపారు.

## చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమం

డీసీయంఎస్ చైర్మన్ నాగేశ్వరరావుయాదవ్



**కర్నూలు, జూన్ 4 (శ్రీచక్ర):** డీసీయంఎస్ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు యాదవ్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఎస్బీఐ కూడలి వద్ద ఉన్న అమరావతిలో నిర్వహించిన ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, బీసీ సంఘాల నాయకులు, డీసీయంఎస్ అధికారులు పాల్గొని నాగేశ్వరరావు యాదవ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బీసీల చిరకాల కోరిక అయినా చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమం చేస్తున్నామన్నారు. బీసీలకు ఎంతో అండగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి నిచూసి వైకాపా నేతలు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని తెలిపారు. డీఎస్సీ పై వైకాపా నేతలు విమర్శలు చేయడం సరికాదన్నారు. వైసీపీ కుట్రరాజకీయాలు మానుకోవాలని నాగేశ్వరరావు యాదవ్ కోరారు. ఈకార్యక్రమంలో వెంకట రమణ రాజు, నక్కల మిట్ట శ్రీనివాసులు, సుజాత, మద్దిలేటి,సూగురు వెంకటేశ్వర్లు, అయ్యన్న యాదవ్, కురుమూర్తి, విజయ్, క్రిష్ణోజీ, ఉప్పరి శివన్న, లక్ష్మీ నారాయణ యాదవ్, వడ్డె బాలాజీ, పీజీ. వెంకటేష్, కురువ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

పారిశుద్ధ్యంలో షరీన్ నగర్ కార్మికులు భేష్

పారిశుద్ధ్య కార్మికులకు కమిషనర్ చల్లా ఓబులేసు సూచన



**కర్నూలు, జూన్ 4 (శ్రీచక్ర):** నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు విధులను నిబద్ధతతో నిర్వర్తిస్తూనే కుటుంబ సభ్యుల సంక్షేమం, పిల్లల ఉన్నత విద్య, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. గురువారం ఆయన కృష్ణనగర్ ఐటీసీ సర్కిల్, షరీన్ నగర్, చెన్నమ్మ సర్కిల్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. షరీన్ నగర్‌లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించబడుతుండటం, కార్మికులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించడంపై కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ పనిచేస్తున్న శానిటేషన్ కార్యదర్శులను, కార్మికులను అభినందించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కమిషనర్ ఆప్యాయంగా మాట్లాడారు. వారి కుటుంబ యోగక్షేమాలు, పిల్లల విద్యాభ్యాసం, ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. విధులు ముగిసిన అనంతరం కుటుంబ సభ్యులతో సమయం గడపాలని, పిల్లల చదువు, ఆరోగ్యం, భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మంచి విద్య ద్వారానే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించవచ్చని పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో పైస్థాయి అధికారుల సహకారం తీసుకోవాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని, విధి నిర్వహణ సమయంలో అనవసరంగా కాలయాపన చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. కృష్ణనగర్ ఐటీసీ సర్కిల్, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో కొన్ని టీ బంకుల వద్ద డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయకపోవడంపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత వ్యాపారులకు జరిమానాలు విధించాలని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, అనిల్ కుమార్, మల్లికార్జున, ఏ. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వెన్నుపోటు పాలన పై నిరసన కార్యక్రమం



**మంత్రాలయం , జూన్ ,4,(శ్రీచక్ర) :** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాలు మేరకు వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు భీంరెడ్డి , మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం చంద్రబాబు వెన్నుపోటు పాలన పై నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా రాఘవేంద్ర సర్కిల్ నుంచి అంబేద్కర్ విగ్రహం మీదుగా రాఘవేంద్ర కూడలి వరకు ర్యాలీ నిర్వహించి , చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో కాల్చారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబు రెండేళ్ల పాలనలో ఎక్కడ సరైన అభివృద్ధి జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీమయ్య , మాజీ ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ , వైఎస్సార్ సీపీ నాయకులు కురువ మల్లికార్జున , శివ కుమార్ , జనార్ధన్ రెడ్డి ,న బూదూర్ జక్కయ్య , మండల నాయకులు తదితరులు ఉన్నారు.


## తెలుగుదేశం పార్టీ కార్యకర్తను

# పరామర్శించిన ఎమ్మెల్యే బీ.వీ



**ఎమ్మిగనూరు, జూన్, 4 (శ్రీ చక్ర ):** ఎమ్మిగనూరు మండల పరిధిలోని ఎర్రకోట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కురువ నాగేష్‌పై ఇటీవల జరిగిన దాడి ఘటనపై ఎమ్మెల్యే బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కురువ నాగేష్‌ను ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి స్వయంగా వెళ్లి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.నాలుగు రోజుల క్రితం ఎర్రకోట గ్రామంలో కురువ నాగేష్ నిర్వహిస్తున్న ఎరువుల దుకాణానికి కడిమెట్ల గ్రామా వైయస్సార్ సీపీకి చెందిన కొందరు వ్యక్తులు వెళ్లి వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేశారు. సుమారు రూ.5 వేల రూపాయలు విలువైన సరుకుల బిల్లులను వాటికి మా దగ్గర డబ్బులు లేవని మాకు అవన్నీ ఉద్దర మందులు,ఉత్తర విత్తనాలు అప్పుగా ఇవ్వాలని కోరగా, వ్యాపార నిబంధనల ప్రకారం ఉద్దర ఇవ్వడం సాధ్యం కాదని షాప్ యజమాని టిడిపి కార్యకర్త నాగేష్ తెలిపారు. ఈ విషయంపై వాగ్వాదం చోటుచేసుకుని, అనంతరం నాగేష్‌పై దాడి చేయడంతో ఆయన గాయపడ్డారు.ఈ ఘటనలో గాయపడిన నాగేష్‌కు మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి వైద్యులకు సూచించారు. అలాగే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకొని చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను కోరారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేతో పాటు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్



**మంత్రాలయం , జూన్ 4,(శ్రీచక్ర) :** ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్ గురువారం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. ఆయన బుధవారం రాత్రి మంత్రాలయం చేరుకున్నారు. ఆయనకు మంత్రాలయం ఇన్చార్జ్ తహశీల్దార్ వేణుగోపాల్ , డిప్యూటి తహశీల్దార్ శశిశేఖర్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వామి పలికారు. గురువారం ఉదయం శ్రీ మఠానికి చేరుకున్న ఆయన కు మఠం అధికారులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం, ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. వారి వెంటనే మఠం అధికారులు రాఘవేంద్ర పురానిక్ , ఎస్ఐ మల్లికార్జున , ఆర్ఐ జనార్దన్ రావు , తదితరులు ఉన్నారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు

# హామీల అమలుపై ఓర్వకల్లులో వైఎస్సార్సీపీ నిరసన

వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి






**ఓర్వకల్లు, జూన్ 4 (శ్రీచక్ర):** ఓర్వకల్లు టౌన్‌లోని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం గురువారం కాటసాని రామభూపాల్ రెడ్డి మరియు వైఎస్సార్సీపీ నాయకులు కలిసి వైఎస్సార్ విగ్రహం వద్ద నుంచి నిరసన ర్యాలీగా బయలుదేరి ఓర్వకల్లు బస్టాండ్ వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఎన్నికల మేనిఫెస్టో, సూపర్ సిక్స్ హామీలకు సంబంధించిన ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా వాటి అమలుపై స్పష్టత లేదని విమర్శించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు "ఆడబిడ్డ నిధి" పేరుతో నెలకు రూ.1,500 ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని, రాష్ట్ర మహిళలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి అందిస్తామని ప్రకటించిన హామీ కూడా అమలుకాలేదని విమర్శించారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్న హామీ, కొత్త పింఛన్ల మంజూరు, ఇతర సంక్షేమ పథకాల అమలుపై ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసిందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు, రాష్ట్ర ప్రజల తరపున వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు, ఆందోళనలు నిరంతరం కొనసాగుతాయని కాటసాని రామభూపాల్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మీదివేముల ప్రభాకర్ రెడ్డి,ఓర్వకల్లు జడ్పీటీసీ రంగనాథ్ గౌడ్,కాశిరెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి, ఎంపీపీ తిపన్న,శివ కృష్ణ రెడ్డి,ఎంపిటిసి ఉస్మాన్ బాషా,శంకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పెద్దయ్య,చంద్ర శేఖర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి, చంద్ బాషా,అనిల్, ప్రభు,హుసేనాపురం వెంగన్న,నాగ తిరుపాల్ , రమణ రెడ్డి,గుట్టపాడు రామకృష్ణ రెడ్డి ,శకునాల ప్రవీణ్ కుమార్ రెడ్డి, యువరాజు,శ్రీను నాయక్ , పాలకొలను రమేష్ , బ్రాహ్మణపల్లె రవి , హరినాథ్ రెడ్డి,శకునాల పుల్లారెడ్డి,పుడిచెర్ల మహేశ్వర రెడ్డి,కనమడకల వెంకటేశ్వర్లు , సోమయాజుల పల్లె మదన్ , కాల్వ వెంకటేశ్వర్లు, లొద్దిపల్లె ప్రభాకర్ రెడ్డి, మరియు ఓర్వకల్లు మండల మరియు గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అరాచకాలపై వైఎస్ఆర్సీపీ నేతల ఆగ్రహం

# సహనం కోల్పోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక

వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రామభూపాల్ రెడ్డి



**నంద్యాల, జూన్ 4 (శ్రీచక్ర):** నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గారి కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించిన శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఈ సమావేశంలో వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రామభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషా పాల్గొన్నారు. కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరులో వైఎస్ఆర్సీపీ కార్యాలయం, నాయకుల ఇళ్లపై జరిగిన దాడులు, అలాగే దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహ ధ్వంసం ఘటనలను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ కక్షసాధింపు చర్యలకు స్థానం లేదని, అధికార పార్టీ నాయకుల ప్రోత్సాహంతోనే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు శాఖలే పనిచేస్తున్నాయంటూ ఆయన ఎద్దేవా చేశారు. ఒకటి ఎక్సైజ్ శాఖ తాగమంటుంది.. రెండు పోలీస్ శాఖ ఊదమంటుంది.. మూడు న్యాయశాఖ రమ్మంటుంది.. నాలుగు ఆర్థిక శాఖ కట్టమంటుంది.." అంటూ ప్రభుత్వ పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కొంతమంది టిడిపి నాయకులు ఇష్టం వచ్చినట్లు మద్యం సేవించడం, ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించడం, ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు. వైఎస్ఆర్సీపీ శ్రేణులు ఎంతో సహనంతో వ్యవహరిస్తున్నాయని, అయితే అదే పరిస్థితి కొనసాగితే ప్రజల్లో ఆగ్రహం పెరిగి తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టడం, కార్యాలయాలు మరియు విగ్రహాలపై దాడులు చేయడం ద్వారా ప్రజల మద్దతు పొందలేరని, ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నంద్యాల జిల్లా ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిసి, జూన్ 7, 8, 9 మరియు 12వ తేదీలలో శ్రీశైలం నియోజకవర్గ పరిధిలో నిర్వహించనున్న "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్ మరియు బుక్‌లెట్ ఆవిష్కరణ కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కార్యక్రమాలు శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించనున్నట్లు తెలియజేస్తూ, అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఎస్పీకి కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి,నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గా ,ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, నాయకులు మీది వేముల ప్రభాకర్ రెడ్డి, సద్దల సూర్యనారాయణ రెడ్డి, నారాయణరెడ్డి, మైనార్టీ



నాయకులు యూనుస్ భాష, మహిళ రాష్ట్ర నాయకురాలు శశికళ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, రక్షణ కోసం

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

మహిళల రక్షణ కోసం 'ఆపరేషన్ దండయాన'

కోడుమూరులో "ఆపరేషన్ దండయాన" పోస్టర్లను

ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





**కోడుమూరు, జూన్ 4 (శ్రీచక్ర):** మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ, మహిళల భద్రత మరియు చట్టాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో చేపట్టిన "ఆపరేషన్ దండయాన" కార్యక్రమంలో భాగంగా గురువారం కోడుమూరులోని ఎమ్మిగనూరు రోడ్డులో ఉన్న శ్రీవాసవి కళ్యాణ మండపంలో ఆపరేషన్ దండయాన పోస్టర్లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళల భద్రత, నేరాల నివారణ మరియు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మహిళలపై జరిగే నేరాల నివారణకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలని, ఏది నేరం, ఏది నేరం కాదనే విషయాలను తెలుసుకోవడం అత్యంత అవసరమన్నారు. ముఖ్యంగా యువత, 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు పోక్సో చట్టం సహా వివిధ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎక్కడైనా నేరం జరిగినా లేదా నేరం జరిగే అవకాశం ఉందని భావించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలకు ఏ చిన్న సమస్య వచ్చినా భయపడకుండా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు, పేర్లు, ఫోన్ నంబర్లు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. మహిళలు మహిళా పోలీసు సిబ్బందికి కూడా తమ సమస్యలను తెలియజేయవచ్చన్నారు. మహిళల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, ఎటువంటి వేధింపులు లేదా సమస్యలు ఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. కుటుంబ కలహాలు తలెత్తినప్పుడు పోలీసులకు సమాచారం అందిస్తే కౌన్సిలింగ్ ద్వారా దాదాపు 90 శాతం సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సమస్యలను దాచిపెట్టకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్, డయల్-112, 100, మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్‌లైన్ 1098, సైబర్ నేరాల కోసం 1930 హెల్ప్‌లైన్ సేవలనువినియోగించుకోవాలన్నారు. సమాచారం అందిన వెంటనే బాధితుల లొకేషన్‌ను గుర్తించి పోలీసులు స్పందిస్తారని తెలిపారు. పోలీసులు ప్రతి ప్రాంతానికి వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం సాధ్యం కాదని, అందువల్ల ప్రజలు కూడా చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. చట్టాలపై అవగాహన పెరిగితేనే నేరాలు తగ్గుతాయన్నారు. నేరం జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగల ధైర్యం, నమ్మకం ప్రజల్లో పెరగాలన్నారు. అలాగే సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందిస్తారనే విషయం కూడా తెలియాలన్నారు. అడిషనల్ ఎస్పీ జె. బాబు ప్రసాద్ మాట్లాడుతూ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూడాలన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు లేదా మహిళలపై వేధింపులు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.అర్సెలర్ మిట్టల్/విండ్ పవర్ సంస్థ ప్రతినిధులు శ్రీధర్ మాట్లాడుతూ తమ సంస్థల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఉద్యోగాల్లో చేరే పురుష ఉద్యోగులకు మహిళలపై నేరాల నివారణ అంశంపై ముందస్తుగా అవగాహన కల్పిస్తామని, మహిళల పట్ల గౌరవప్రదంగా వ్యవహరించేలా ప్రత్యేక సూచనలు అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదివి మంచి మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులను ఎస్పీ అభినందించారు. శాలువతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. వాలీబాల్ క్రీడల పోటిలలో గెలుపొందిన విద్యార్థులకు ఎస్పీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఇంచార్జ్ ఎంపీడీఓ క్రిష్ణారెడ్డి, కోడుమూరు ఎమ్ ఈ ఓ రామచంద్రుడు, కోడుమూరు సీఐ తబ్రేజ్, కోడుమూరు ఎస్సై ఎర్రిస్వామి , సి. బెళగల్ ఎస్సై వేణుగోపాల రాజు, అర్సెలర్ మిట్టల్ / విండ్ పవర్ సంస్థ ప్రతినిధులు శ్రీధర్, శ్రీనివాస్, కిరణ్, పోలీసు సిబ్బంది, డ్వాక్రా , పొదుపు సంఘాల సభ్యులు, ఆశా వర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మెంతులను ఇలా వాడారంటే..100 ఏళ్లు మీ గుండె సేఫ్..! తప్పక తెలుసుకోండి..







మెంతులతో ఆరోగ్యానికి అనేక లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అనేక వైద్య పరిశోధనలు సైతం మెంతులు శరీరానికి ఎంతో మేలు చేస్తాయని చెబుతున్నాయి.. ముఖ్యంగా రాత్రి పూట నీళ్లల్లో నానబెట్టిన మెంతి నీరు ఉదయాన్నే తీసుకుంటే ఫలితాలు అధికంగా ఉంటాయట. అయితే, మెంతులను తినేందుకు ఇంతకంటే మెరుగైన, శక్తివంతమైన పద్ధతి మరొకటి ఉందని చెబుతున్నారు. అదేంటంటే.. మెంతులను నెయ్యిలో వేయించి పాలలో కలుపుకుని తీసుకోవడం వల్ల అమోఘమైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయని చెబుతున్నారు. ఆ సీక్రెట్స్ ఏంటో తెలియాలంటే పూర్తి వివరాల్లోకి వెళ్ళాందే..ఉదయాన్నే ఖాళీ కడుపుతో గ్లాసుడు మెంతి నీళ్లు తాగితే ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం చాలామంది ఇది ఫాలో అవుతున్నారు కూడా. పరగడుపునే ఈ నీటిని తీసుకోవటం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్ లో ఉంటాయి. బరువు తగ్గడానికి కూడా హెల్ప్ అవుతుంది. అయితే పోషకాహార నిపుణుల ప్రకారం.. అదే మెంతులను నెయ్యిలో వేయించి పాలలో కలుపుకుని తీసుకోవడం వల్ల ఊహించని లాభాలు ఉన్నాయని చెబుతున్నారు.

సాధారణంగా మెంతులు చేదుగా ఉంటాయి. కానీ వాటిని నెయ్యిలో దోరగా వేయించడం వల్ల ఆ చేదుదనం చాలా వరకు తగ్గిపోతుందట. పైగా వీటికి చక్కటి సువాసన వస్తుంది. ఇలా వేయించిన మెంతులకు మంచి రుచి పెరగడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయని చెబుతున్నారు. మెంతులలో మంచి ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీనిని నెయ్యితో వేయించినప్పుడు నెయ్యిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. ఇది మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వేయించిన మెంతులను పాలలో కలపడం వల్ల ప్రయోజనాలు మరింత పెరుగుతాయి. మెంతులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. నెయ్యితో కలిపి తీసుకున్నప్పుడు ఈ గుణం మరింత ప్రభావవంతంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మెంతులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. నెయ్యితో కలిసినప్పుడు ఇవి రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ ను నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. వేయించిన మెంతులు పాలతో కలపడం వల్ల అదనపు ప్రయోజనాలు అందుతాయి. పాలు కడుపులో మంట, అసౌకర్యం వంటి సమస్యలను తగ్గించి ఉపశమనాన్ని కలిగిస్తాయి. మెంతులు పేగుల ఆరోగ్యానికి మేలు చేస్తే, పాలు కడుపుకు చల్లదనాన్నిస్తాయి. ఈ రెండింటి కలయిక జీర్ణవ్యవస్థకు ఒక వరం లాంటిది. ఈ మిశ్రమం శరీరంలో పోషకాల శోషణను మెరుగుపరుస్తుంది. ఇందుకోసం ఒక టీస్పూన్ మెంతులను కొద్దిగా నెయ్యిలో దోరగా వేయించి, వాటిని ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో కలుపుకుని రాత్రి పడుకునే ముందు లేదా ఉదయం తాగవచ్చు.

# రాత్రిపూట ఇలాంటి లక్షణాలు కనిపిస్తే బీ అలర్ట్ మీ కిడ్నీలు డేంజర్‌లో ఉన్నట్టే..!



రాత్రి నిద్ర లేస్తే.. విశ్రాంతి లేకపోవడం, నిద్రపోవడంలో ఇబ్బంది, తరచుగా మేల్కొవడం, నిద్ర నాణ్యత సరిగా లేకపోవడం వంటివి మూత్రపిండాల సంబంధిత సమస్యకు సంకేతం కావచ్చు అంటున్నారు వైద్యులు. నిద్రలో తరచుగా కండరాల నొప్పులు, ఆకస్మిక కుదుపులు అలసటను మాత్రమే సూచిస్తాయి. అవి కాల్షియం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సూచిస్తాయి. ఇది మూత్రపిండాల వైఫల్యం వల్ల సంభవించవచ్చు. మన శరీరాన్ని శుభ్రంగా ఉంచడానికి పనిచేసే మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే.. దాని ఎఫెక్ట్ రాత్రిపూట స్పష్టంగా కనిపిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట మన శరీరంలో కనిపించే కొన్ని లక్షణాలు మన మూత్రపిండాలు ఆరోగ్యంగా లేవని చెప్పటానికి సంకేతాలు అంటున్నారు. అలాంటి లక్షణాల గురించి మనం తప్పక తెలుసుకోవాలి. ఎందుకంటే..ఒక్కోసారి మనం చేసే చిన్న నిర్లక్ష్యంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కిడ్నీలు సరిగ్గా పనిచేసినప్పుడే మనం ఆరోగ్యం ఉండేందుకు దోహదపడుతుంది. లేదంటే..ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటున్నారు నిపుణులు. మీ కిడ్నీ సమస్యల్లో ఉందని చెప్పే కొన్ని సంకేతాలను ఇక్కడ చూద్దాం..

మీరు ఉదయం లేదా అర్ధరాత్రి నిద్ర లేచినప్పుడు మీ కాళ్ళు వాపుగా ఉంటే జాగ్రత్తగా ఉండాలని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారను. ఎందుకంటే..మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని అంటున్నారు. రాత్రిపూట మేల్కొని తరచుగా బాత్రూమ్‌కు వెళ్లాల్సి రావడం కూడా సాధారణ విషయం కాదని అంటున్నారు. రెండు నుండి మూడు గంటలకు లేస్తుంటే, మూత్రపిండాలు సామర్థ్యాన్ని కోల్పోతున్నాయని సంకేతం కావచ్చు అంటున్నారు. రాత్రి బాగా నిద్రపోయినా మీరు రోజంతా తల తిరుగుతున్నట్లు, నిరంతరం అలసిపోయినట్లు, నీరసంగా ఉన్నట్లు అనిపిస్తే మీ మూత్రపిండాలు మీ శరీరం నుండి టాక్సిన్స్ తొలగించలేకపోతున్నాయని అర్థం.

మూత్రపిండాలు తమ పనిని చేయడంలో విఫలమైనప్పుడు శరీరంలో ద్రవం పేరుకుపోతుంది. ఇది ఊపిరితిత్తులకు చేరుతుంది. నిద్రలో ఈ సమస్య గుర్తించదగినదిగా మారుతుంది. రాత్రి నిద్ర లేస్తే.. విశ్రాంతి లేకపోవడం, నిద్రపోవడంలో ఇబ్బంది, తరచుగా మేల్కొవడం, నిద్ర నాణ్యత సరిగా లేకపోవడం వంటివి మూత్రపిండాల సంబంధిత సమస్యకు సంకేతం కావచ్చు అంటున్నారు వైద్యులు. నిద్రలో తరచుగా కండరాల నొప్పులు, ఆకస్మిక కుదుపులు అలసటను మాత్రమే సూచిస్తాయి. అవి కాల్షియం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సూచిస్తాయి. ఇది మూత్రపిండాల వైఫల్యం వల్ల సంభవించవచ్చు. ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యాయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

# పైనాపిలే కదా అని తీసిపారేయకండి.. ప్రయోజనాలు తెలిస్తే షాకవుతారు!



ఫైనాపిల్ మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులోని విటమిన్ సి ముడుతలను తగ్గిస్తుంది. ఇది చర్మానికి హానిని కూడా నివారిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల ముఖంలో మెరుపు పెరుగుతుంది. పైనాపిల్ శరీరంలో మంటను తగ్గించడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఫైనాపిల్ పండు, జీర్ణక్రియకు సహాయం చేయడం నుండి రోగనిరోధక శక్తిని మెరుగుపరచడం వరకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అలాగే, ఈ పండులో విటమిన్ సి, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. పరిశోధనలన్నీ క్యాన్సర్‌తో పోరాడటానికి, మీ చర్మం మెరుపును పెంచడంలో ఇది ఉపయోగపడుతుందని వెల్లడిస్తున్నాయి. దాని మరిన్ని ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.

**పైనాపిల్ ప్రయోజనాలు ఏమిటి?**

విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా: పైనాపిల్ పండులో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరం రోజువారీ పనితీరుకు అవసరం. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ ఫుడ్ సైన్సెస్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం, పైనాపిల్స్‌లో ఫైబర్, పొటాషియం, కాల్షియం కూడా తగిన మొత్తంలో ఉంటాయి. అందుకే దీన్ని తీసుకోవడం చాలా మంచిది. పైనాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి: మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో యాంటీఆక్సిడెంట్లు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కణాల నష్టంతో పోరాడుతుంది. అలాగే తీవ్రమైన వ్యాధుల నుండి రక్షిస్తుంది. అందుకే మీరు మీ ఆహారాన్ని మరింత ఆరోగ్యవంతంగా మార్చుకోవడానికి ఈ పండును తినవచ్చు. జీర్ణక్రియలో సహాయాలు: పైనాపిల్ పండు మరొక ప్రయోజనం ఏమిటంటే ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది: పైనాపిల్ ఫైబర్ గొప్ప మూలం. ఇది మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధకం సమస్యతో బాధపడే వారికి పైనాపిల్ పండు మంచి ఔషధం.

క్యాన్సర్ నివారించవచ్చు: పైనాపిల్ తినడం వల్ల క్యాన్సర్ నివారించవచ్చు. ఎందుకంటే చాలా క్యాన్సర్లు ఆక్సీకరణ ఒత్తిడి వల్ల వస్తాయి. పైనాపిల్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించే గుణం ఉంది. తద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అందుకే క్యాన్సర్ చికిత్సకు కూడా దీన్ని ఉపయోగిస్తారని అధ్యయనం చెబుతోంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: పైనాపిల్ శరీరంలో మంటను తగ్గించడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. నొప్పిని తగ్గించే లక్షణాలు: పైనాపిల్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నందున, ఇది నొప్పిని తగ్గిస్తుంది. ఫుడ్స్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ఆర్థరైటిస్ వల్ల కలిగే నొప్పికి చికిత్స చేయడానికి పైనాపిల్ మంచిదని పేర్కొంది. ఇది వెన్నునొప్పిని కూడా తగ్గిస్తుంది. ఇది ఋతు నొప్పిని కూడా తగ్గిస్తుంది. కానీ ఋతు చక్రం మొదటి మూడు రోజులలో తీసుకోవాలి. ఆరోగ్యకరమైన చర్మం మీ సొంతం అవుతుంది: పైనాపిల్ మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులోని విటమిన్ సి ముడుతలను తగ్గిస్తుంది. ఇది చర్మానికి హానిని కూడా నివారిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల ముఖంలో మెరుపు పెరుగుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించండి.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**మంత్రాలయం, జూన్ 4,(శ్రీచక్ర) :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మాధవరం ఎస్సై విజయ్ కుమార్ గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి మాధవరం గ్రామములో మాధవరం వంక బ్రిడ్జ్ వద్ద కోసిగి మండలం డి. బెలగాల్ గ్రామానికి చెందిన గుడిసె లక్ష్మన్న (41) సుమారు 15 రోజుల క్రితం తన రెండవ కొడుకు అనారోగ్యంతో చనిపోవడంతో మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిధిలో నిద్ర చేయడానికి తన బైక్ పై బయిలుదేరగా దారిలో మాధవరం వంక బ్రిడ్జ్ వద్ద తన మోటార్ సైకల్ కి మంత్రాలయం వైపు నుండి ఒక ఇన్నోవా వాహనం డ్రైవరు వేగంగా నడుకుంటూ వచ్చి బైక్ ను గుద్దగా బైక్ నడుపుతున్న లక్ష్మన్న బైక్ నుండి కింద పడి తలకు బలమైన రక్త గాయం కాగా వెంటనే అంబులెన్సు లో ఎమ్మిగనూరు ఏరియా ఆసుపత్రిలో చేర్పించగా, లక్ష్మన్న కోలుకొనలేక ఆసుపత్రి లో చనిపోయినట్లు తెలిపారు. మృతుడు గుడిసె లక్ష్మన్న భార్య గుడిసె శారద పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన ఎమ్మెల్యే బీ.వీ.




**ఎమ్మిగనూరు, జూన్, 4( శ్రీ చక్ర):** ఎమ్మిగనూరు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన ఎస్ఐఆర్ వర్క్‌షాప్‌లో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్-9 యూనిట్లు, బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏఎస్), వార్డు నాయకులు మరియు కుటుంబ సాధికార సారథులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఓటరు జాబితా పారదర్శకతను పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం చేపట్టిందని తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్ల (బి ఎల్ ఏ ఎస్)పాత్ర, ఓటర్ల ధృవీకరణ ప్రక్రియ, వివరాల నవీకరణ మరియు మైటీడీపీ యాప్‌లో సమాచార నమోదు విధానంపై వివరించారు.ఓటరు ధృవీకరణ ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓ ఎస్) మరియు పార్టీకి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గతంలో 2002లో నిర్వహించిన ఈ ప్రత్యేక సర్వే మళ్లీ ఇప్పుడు నిర్వహించబోతుందని,దీనివల్ల ఓటరు జాబితాలో మరింత ఖచ్చితత్వం మరియు పారదర్శకత వస్తుందని పేర్కొన్నారు.జూన్ 14వ తేదీ నుండి ఇంటింటి ఓటరు ధృవీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా కృషి చేయాలని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి బీఎల్ఏలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్, రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు, పార్టీ కమిటీ సభ్యులు, క్లస్టర్ కన్వీనర్లు, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు సవరణ

-ఎన్నికల ప్రత్యేక అధికారి, ఉప కలెక్టర్ అనురాధ..



**మంత్రాలయం, జూన్ 4,(శ్రీచక్ర) :** మంత్రాలయం మండలో ప్రత్యేక ఓటరు సవరణ కోసం సంసిద్ధంగా ఉండాలని ఎన్నికల ప్రత్యేక అధికారి, ఉప కలెక్టర్ అనురాధ అన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో బూత్ స్థాయి అధికారులతో బిఎల్ ఓ ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మంత్రాలయం మండలంలో 'ప్రత్యేక ఒటరు సవరణ' ( ఎస్ ఐ ఆర్-2026) కోసం సంసిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. మరియు 'ప్రత్యేక విస్తృత సవరణ' ప్రక్రియలో భాగంగా జూన్ 15, 2026 నుండి జూలై 14, 2026 మధ్య కాలంలో బి ఎల్ ఓ లు. ఓటర్ల జాబితాలో నమోదైన ప్రతి ఒక్క ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించేందుకు, గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి తనిఖీలు నిర్వహించాలని ఆమె బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. పౌరులందరూ ఓటర్ల జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రమదేవి, ఎన్నికల ఉప తహసీల్దార్ గురురాజ రావు, తదితర పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ,

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్,




**కోసిగి, జూన్, 4( శ్రీ చక్ర) :** రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్ని వర్గాల ప్రజల సమాన హక్కులు కల్పించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గ్రామంలో కన్నుల పండుగగా నిర్వహించారు. గురువారం విగ్రహావిష్కరణను పురస్కరించుకొని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్, కమిషన్ మెంబెర్ మేకల శేషు,మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పాలకుర్తి తిక్కా రెడ్డి , వైసీపీ మండల కన్వీనర్ మురళి రెడ్డి , అన్ని పార్టీల మండల నాయకులు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ముఖ్యంగా వైఎస్ఆర్సిపి పార్టీ మండల నాయకులు, పార్టీ నాయకులు విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల గొప్ప నాయకుడని,అంటరానితనం నిర్మూలనకు, సామాజిక న్యాయానికి తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. బాబాసాహెబ్ కృషి వల్లే భారత రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు లభించాయన్నారు.ఆయన స్ఫూర్తి ఆయన ఆలోచనను ఆచరణలో పెట్టడమే ఆయనకు ఇచ్చే గౌరవమన్నారు.సామాజిక న్యాయం, సమానత్వం, దళితుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహోన్నత వ్యక్తి అన్నారు.అంబేద్కర్ ఆశయాలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకమన్నారు.అంబేద్కర్ విగ్రహం కేవలం ఒక శిల్పం కాదని , సమాన హక్కులు, సామాజిక న్యాయం, ఆత్మగౌరవానికి ప్రతీక అని ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రతి వర్గం అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు.గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా మద్దతుగా మహిళలు పెద్దసంఖ్యలోకళశాలుపట్టుకొని,ప్రజాప్రతినిధులు,యువత విద్యార్థులు చేతుల్లో జెండాలు, ప్లకార్డుల ప్లకార్డులు పట్టుకుని కోసిగి వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.జై భీమ్ నినాదాలతో మారుమోగిన ఈ ఊరేగింపు అంబేద్కర్ మహావిగ్రహం వద్దకు చేరుకోగా,గ్రామం నీలిరంగు సంద్రాన్ని తలపించింది. ముఖ్యంగా విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సహాయం చేసిన దాతలకు ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు,అన్ని వర్గాల ప్రజలు,విగ్రహ కమిటీ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రికార్డుల మీద రికార్డ్ సృష్టిస్తోన్న వెండి ధర..

# దీపావళి నాటికి కిలో ఎంతకు చేరుకుంటుందో తెలిస్తే షాక్..




బంగారం తర్వాత ఎక్కువగా కొనడానికి ఆసక్తిని చూపించే లోహం వెండి. కొన్ని సంవత్సరాల క్రితం వరకూ వెండి చాలా సాధారణంగా ఉపయోగించబడేది.. అయితే ఇప్పుడు వెండిని వివిధ రకాలుగా ఉపయోగిస్తున్నారు. వెండి కరెన్సీగా, ఆభరణాల తయారీలో, కొన్ని పారిశ్రామిక ప్రక్రియలలో ఉపయోగిస్తున్నారు. అంతేకాదు ముదుపరులు వెండిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వెండి ధరలు చుక్కలను తాకుతూ నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. వెండి ధర కిలో ఇప్పుడు లక్ష దాటింది. అయితే దీపావళి నాటికి వెండి ధరలు మరింత పెరగవచ్చని.. దాదాపు రూ. లక్ష 30 వేలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ రోజుల్లో వెండి పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. నిరంతరం రికార్డులను బద్దలు కొడుతున్న వెండి ధరలు.. ఇప్పుడు కొత్త శిఖరాల వైపు కదులుతున్నాయి. ఈ దీపావళి నాటికి వెండి ధర కిలోకు రూ.1.30 లక్షలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ అంచనా పెట్టుబడిదారులకే కాదు, సామాన్యులకు కూడా పెద్ద సంకేతం. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా ప్రకారం.. దీపావళి వరకు వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. వెండి ధర రూ. 1 లక్ష 25 వేల నుంచి రూ. 1 లక్ష 30 వేలకు పెరగవచ్చు. దీనికి ప్రపంచ మార్కెట్లో సాంకేతిక పురోగతి అతిపెద్ద కారణమని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇటీవల అంతర్జాతీయ మార్కెట్లో వెండి ఔన్సుకు %వి%37 స్థాయిని తాకింది. ఇది ఒక ముఖ్యమైన కారణం అంతేకాదు అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం పారిశ్రామిక డిమాండ్‌ను పెంచింది. క్లీన్ ఎనర్జీ, 5% టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు (%జుఎ%లు) వంటి పారిశ్రామిక రంగాలలో వెండిని 53-56% వరకు ఉపయోగిస్తున్నారు. దీని కారణంగా వెండికి డిమాండ్ నిరంతరం పెరుగుతోంది.

### బంగారం-వెండి నిష్పత్తి ప్రభావం

ప్రస్తుతం బంగారం వెండి నిష్పత్తి 91కి దగ్గరగా ఉందని,.. బంగారంతో పోలిస్తే వెండి ఇప్పటికీ పెట్టుబడికి ఆకర్షణీయంగా ఉందని ఇది చూపిస్తుందని అజయ్ కేడియా అన్నారు. చారిత్రాత్మకంగా ఈ నిష్పత్తి అరుదుగా 90 కంటే ఎక్కువగా ఉంది. అది తగ్గినప్పుడు, వెండి ధరలు పెరుగుతాయి. సిల్వర్ ఇన్స్టిట్యూట్ ఇటీవల నివేదిక ప్రకారం వెండి సరఫరా తగ్గడంతో పాటు రోజు రోజుకీ వెండికి డిమాండ్ పెరుగడం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం. మరోవైపు డిమాండ్ కు తగ్గట్లుగా వెండి సప్లయి లేదు.. ఈ కారణంగా వెండి లోటులో ఉన్న ఐదవ సంవత్సరం ఇది. ఈ లోటు వెండి ధరలను మరింత పెంచింది. వనవాస సమయంలో పాండవులు నిర్మించిన శివాలయాలు.. ఎక్కడ ఉన్నాయంటే.. ఈ ఫోటోలో మీరు మొదట చూసిన చిత్రం మీ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది సమయం విలువ తెలియని వ్యక్తి జీవితం వ్యర్థం అంటున్న విదుర నీతి మెట్ల కింద టాయిలెట్ ఉంటే.. నివారణ చర్యలు ఏమిటంటే.. పెరుగుతున్న పెట్టుబడి ఆసక్తి వెండిలో పెట్టుబడులను ప్రోత్సహించడంలో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (%జుఖీ%లు) ముఖ్యమైన పాత్ర పోషించాయి. గతంలో ధన్ తేరస్ లేదా అక్షయ తృతీయ వంటి సందర్భాలలో మాత్రమే వెండిని కొనుగోలు చేసేవారు.. అయితే ఇప్పుడు ప్రజలు వెండిని మంచి పెట్టుబడిగా చూస్తున్నారు. డిజిటల్ వెండి ,ల ద్వారా తక్కువ మొత్తంలో చిన్న పెట్టుబడిదారులు కూడా ఇందులో పాల్గొంటున్నారు. మ్యూచువల్ ఫండ్స్ కూడా వెండిని మల్టీ-అసెట్ ఫండ్లలో చేర్చడం ప్రారంభించాయి. ఇది వెండి పెట్టుబడి విషయంలో ప్రజాదరణను పెంచింది.

### భవిష్యత్తు గురించిన అంచనా ఏమిటి?

ఈ ఏడాది చివరి నాటికి ముఖ్యంగా దీపావళి నాటికి వెండి ధర కిలోకి రూ.1.30 లక్షలకు చేరుకోవచ్చని కేడియా అంటున్నారు. గత 60 రోజుల్లో వెండి 24% రాబడిని ఇచ్చింది. ఇది ఇతర పెట్టుబడి ఎంపికల కంటే చాలా ఎక్కువ. పారిశ్రామిక డిమాండ్, సరఫరా లేకపోవడం, పెట్టుబడిదారులలో ఆసక్తి పెరుగుతున్న కారణంగా.. వెండి ధరల్లో ఈ పెరుగుదల కొనసాగే అవకాశం ఉంది. అదే సమయంలో బంగారం కంటే వెండి రాబడికి మంచి ఎంపికగా పరిగణించబడుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇది దీర్ఘకాలిక పెట్టుబడికి ఒక సువర్ణావకాశం. ఈ దీపావళికి మీరు పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తుంటే.. వెండి ధరలపై దృష్టి పెట్టండి. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే వెండి ధర.. దాని రికార్డ్ ని అదే బీట్ చేసే స్టేజ్ కి చేరుకుంటుందని మార్కెటింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. ఇది రికార్డుల తర్వాత రికార్డులను సృష్టించగలదు.

# కుర్రాళ్ల కలల బైక్‌పై రూ.45 వేల తగ్గింపు..!

# బైక్ కొనలానుకుంటున్న వారికి ఇదే మంచి ఛాన్స్




కవాసకి మోటార్‌సైకిల్స్‌పై భారీ తగ్గింపులను ప్రకటించింది. జూన్ 2025 వరకు, నింజా 500, 900, ఎలిమినేటర్ వంటి బైక్‌లపై రూ.45,000 వరకు డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ఆఫర్ నగరాలు, డీలర్‌షిప్‌లను బట్టి మారవచ్చు. వివరాల కోసం మీ దగ్గరి కవాసకి డీలర్‌ను సంప్రదించండి. కుర్రకారు స్పోర్ట్స్ బైకులంటే పడిచస్తారు. వాటిని రోడ్లపై రైయ్ రైమ్ మంటూ పరుగులు పెట్టించాలని కలలు కంటూ ఉంటారు. కానీ, ప్రస్తుతం బైక్‌లు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దాంతో చాలా మంది కుర్రాళ్ల బైక్ కల కలగానే ఉండిపోతుంది. అలాంటి వారికోసమే అన్నట్లు.. ఓ స్పోర్ట్స్ బైక్ కంపెనీ భారీ ఆఫర్‌తో ముందుకొచ్చింది. కవాసకి ఇప్పుడు దేశంలోని తన ప్రసిద్ధ బైక్ లైనప్‌పై డిస్కౌంట్లను ప్రకటించింది. నింజా 500, 900, ఎలిమినేటర్, మరిన్నింటిపై రూ. 45,000 విలువైన డిస్కౌంట్లను పొందవచ్చు. అయితే ఈ ఆఫర్ లభ్యత, నగరం, డీలర్‌షిప్‌కు భిన్నంగా ఉండవచ్చు.

### కవాసకి నింజా 500

జూన్ 2025 లో కవాసకి నింజా 500 పై రూ.45,000 వరకు తగ్గింపు లభిస్తుంది. ఇందులో 451%, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజన్ ఉంది, ఇది 45.4 %, 43.6 చీఎ% టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రూ.5.29 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు లభిస్తుంది.

### కవాసక్కి 900

కవాసకి ప్రస్తుతం 900 పై రూ.40,000 వరకు తగ్గింపును అందిస్తోంది. దీని ప్రారంభ ధర రూ.9.52 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ సూపర్‌నేక్డ్ మోటార్‌సైకిల్ 948% లిక్విడ్-కూల్డ్, ఇన్‌లైన్-ఫోర్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 125 98.6% టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.

### కవాసకి నింజా 650

కవాసకి నింజా 650 బైక్ 649%, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్ తో పనిచేస్తుంది, ఇది 68% పవర్, 64% టార్క్ ఉత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ ధర రూ. 7.27 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుండి లభిస్తుంది.

### కవాసకి వెర్సిస్ 650


జూన్'25లో కవాసకి వెర్సిస్ 650 రూ.20,000 వరకు ఆఫర్‌లను అందుకుంటుంది. ఇది 649%, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్‌ను కలిగి ఉంటుంది, ఇది 68% , 61% టార్క్‌ను అందిస్తుంది. దీని ప్రారంభ ధర రూ.7.93 లక్షలు (ఎక్స్-షోరూమ్).

### కవాసకి ఎలిమినేటర్

కవాసకి ఎలిమినేటర్ 451%, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 5.62 లక్షలు (ఎక్స్-షోరూమ్) బయటకు నెట్టగలదు. కవాసకి ప్రస్తుతం జూన్ 2025లో ఎలిమినేటర్‌పై రూ.20,000 వరకు తగ్గింపును అందిస్తోంది.


# భూమికి 400 అడుగుల ఎత్తులో విజయ్ మాల్యా ఇల్లు.. హౌస్ ఖరీదు ఎంతో తెలుసా?














దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలు చాలా మంది ఈ విలాసవంతమైన టవర్‌లో నివసిస్తున్నారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, రచయిత్రి సుధా మూర్తి, జెరోధర్ నిఖిల్ కామత్, బయోకాన్ కిరణ్ మజుందర్ షా వంటి వ్యవస్థాపకులు ఇక్కడ ఫ్లాట్‌లను కొనుగోలు.. బెంగళూరులోని యుబి సిటీలో ఉన్న కింగ్‌ఫిషర్ టవర్‌లోని 34వ అంతస్తులో ఉన్న రెండంతస్తుల పెంట్‌హౌస్ బహుశా చాలా మంది ఊహలకు అందనిది. ఈ బంగ్లా భూమి నుండి 400 అడుగుల ఎత్తులో ఉంది. ఈ స్కై-విల్లాలో స్విమ్మింగ్ పూల్, ప్రైవేట్ హెలిప్యాడ్, 360-డిగ్రీల కోణంలో చూడవచ్చు. అలాగే అనేక అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ విల్లా విజయ్ మాల్యాకు చెందినది. బెంగళూరులోని యుబి సిటీలో ఉన్న కింగ్‌ఫిషర్ టవర్‌లోని 34వ అంతస్తులో ఉన్న రెండంతస్తుల పెంట్‌హౌస్ బహుశా చాలా మంది ఊహలకు అందనిది. ఈ బంగ్లా భూమి నుండి 400 అడుగుల ఎత్తులో ఉంది. ఈ స్కై-విల్లాలో స్విమ్మింగ్ పూల్, ప్రైవేట్ హెలిప్యాడ్, 360-డిగ్రీల కోణంలో చూడవచ్చు. అలాగే అనేక అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ విల్లా విజయ్ మాల్యాకు చెందినది.


కింగ్‌ఫిషర్ టవర్ 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. మొత్తం 33 అంతస్తులు, 81 అపార్ట్‌మెంట్‌లను కలిగి ఉంది. మాలియా పై అంతస్తులో తెల్లటి పెంట్‌హౌస్‌ను నిర్మించింది. ఆ బంగ్లా దాదాపు 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కానీ అతను ఈ ఇంట్లో ఒక్కరోజు కూడా ఉండలేకపోయాడు. కింగ్‌ఫిషర్ టవర్ 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. మొత్తం 33 అంతస్తులు, 81 అపార్ట్‌మెంట్‌లను కలిగి ఉంది. మాలియా పై అంతస్తులో తెల్లటి పెంట్‌హౌస్‌ను నిర్మించింది. ఆ బంగ్లా దాదాపు 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. మాలియా దానిని తన ఇష్టానుసారం నిర్మించుకుంది.కానీ అతను ఈ ఇంట్లో ఒక్కరోజు కూడా ఉండలేకపోయాడు.

విజయ్ మాల్యా ఎన్నో కలలతో ఈ బంగ్లాను నిర్మించుకున్నాడు. ఈ బంగ్లాను నిర్మించిన ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ సంస్థ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్ ప్రకారం.. 33 అంతస్తుల భవనం పైన ఇంత పెద్ద పెంట్ హౌస్ నిర్మించడం ఒక సవాలు. విజయ్ మాల్యా ఎన్నో కలలతో ఈ బంగ్లాను నిర్మించుకున్నాడు. ఈ బంగ్లాను నిర్మించిన ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ సంస్థ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్ ప్రకారం.. 33 అంతస్తుల భవనం పైన ఇంత పెద్ద పెంట్ హౌస్ నిర్మించడం ఒక సవాలు.

దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలు చాలా మంది ఈ విలాసవంతమైన టవర్‌లో నివసిస్తున్నారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, రచయిత్రి సుధా మూర్తి, జెరోధర్ నిఖిల్ కామత్, బయోకాన్ కిరణ్ మజుందర్ షా వంటి వ్యవస్థాపకులు ఇక్కడ ఫ్లాట్‌లను కొనుగోలు చేశారు. ప్రతి అపార్ట్‌మెంట్ సుమారు 8000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కనీస ధర రూ. 20 కోట్లు. దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలు చాలా మందిఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, రచయిత్రి సుధా మూర్తి, జెరోధర్ నిఖిల్ కామత్, బయోకాన్ కిరణ్ మజుందర్ షా వంటి వ్యవస్థాపకులు ఇక్కడ ఫ్లాట్‌లను కొనుగోలు చేశారు. ప్రతి అపార్ట్‌మెంట్ సుమారు 8000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కనీస ధర రూ. 20 కోట్లు.

ఈ పెంట్ హౌస్ ఖరీదు దాదాపు 20 మిలియన్లు (లేదా దాదాపు రూ.170 కోట్లు ఉంటుందని అంచనా). కానీ విజయ్ మాల్యాకు అక్కడ ఒక్కరోజు కూడా ఉండే అవకాశం రాలేదు. కోట్లాది రూపాయల కుంభకోణంలో చిక్కుకున్న విజయ్ మాల్యా లండన్ పారిపోయాడు. అతను తన కొడుకు, కోడలితో కలిసి అక్కడే నివసిస్తున్నాడు. ఈ పెంట్ హౌస్ ఖరీదు దాదాపు %వి%20 మిలియన్లు (లేదా దాదాపు రూ.170 కోట్లు ఉంటుందని అంచనా). కానీ విజయ్ మాల్యాకు అక్కడ ఒక్కరోజు కూడా ఉండే అవకాశం రాలేదు. కోట్లాది రూపాయల కుంభకోణంలో చిక్కుకున్న విజయ్ మాల్యా లండన్ పారిపోయాడు. అతను తన కొడుకు, కోడలితో కలిసి అక్కడే నివసిస్తున్నాడు.

## పైసా పెట్టుబడి అక్కర్లేకుండానే నెలకు రూ.1 లక్ష సంపాదించే మార్గం! ఎలాగో ఇప్పుడో తెలుసుకోండి..



ఖాళీ స్థలం లేదా ఇంటి పైకప్పును మొబైల్ టవర్లకు లీజుకు ఇవ్వడం ద్వారా నెలకు లక్ష రూపాయలు సంపాదించుకోవచ్చు. 2000 చదరపు అడుగుల స్థలం లేదా 500 చదరపు అడుగుల ఇంటి పైకప్పు సరిపోతుంది. జీటీఎల్, ఇండస్ టవర్స్ వంటి కంపెనీలను సంప్రదించి, టవర్ ఏర్పాటుకు కావాల్సిన నిబంధనలను తెలుసుకోవచ్చు. చాలా మందికి బిజినెస్ చేయాలనే ఆలోచన ఉంటుంది. కానీ, వందలో 90 మందికి ఉండే సమస్య పెట్టుబడి. మంచి ప్లాన్, మంచి ఐడియా, బిజినెస్ చేయగల నైపుణ్యం ఉన్నప్పటికీ.. పెట్టుబడికి డబ్బులు లేక వెనకడుగు వేస్తుంటారు. అయితే.. అలాంటి వారికి ఒక అదిరిపోయే విషయం. అదేంటంటే.. పైసా పెట్టుబడి లేకుండా నెలకు లక్ష రూపాయాలు ఇంట్లో కూర్చోని సంపాదించుకోవచ్చు. అయితే అందుకోసం.. మీకు కొంత ఖాళీ స్థలం ఉండాలి. అది కూడా ఎకరాకలకు ఎకరాలు కాదు.. జస్ట్ 2000 చదరపు అడుగులు ఉంటే చాలు. భూమి లేకపోయినా.. ఇంటిపైన 500 చదరపు అడుగులు ఉన్నా సరిపోతుంది. ఏం లేదంటి.. మొబైల్ టవర్ల ఏర్పాటుకు మీ స్థలాన్ని, ఇంటిపై భాగాన్ని లీజ్‌కు ఇచ్చి.. నెలా నెలా డబ్బు సంపాదించుకోవచ్చు. అందుకోసం నేరుగా ఈ టవర్లు ఏర్పాటు చేసే కంపెనీలను మనం సంప్రదించవచ్చు. మొబైల్ టవర్లు ఇన్‌స్టాల్ చేసి నిర్వహణ బాధ్యతలు చూసే కంపెనీలు జీటీఎల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, ఇండస్ టవర్స్, మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్, హెచ్‌ఎఫ్‌సీఎల్, టాటా కమ్యూనికేషన్స్, టాటా టెలిసర్వీసెస్, తేజస్ వంటి కంపెనీలను సంప్రదిస్తే వాళ్లే టవర్ ఏర్పాటు చేసి.. నెలకు ఇంత రెంట్ మనకు చెల్లిస్తారు. జియో, ఎయిర్‌టెల్ సహా ఇతర కంపెనీలు కూడా సొంతంగా టవర్లు ఏర్పాటు చేస్తున్నాయి. మొబైల్ టవర్ ఏర్పాటు ఏం కావాలంటే..? టవర్ ఏర్పాటుకు కనీసం 2000 చదరపు అడుగుల స్థలం ఉండాలి. బిల్డింగ్ పైన అయితే 500 చదరపు అడుగులు ఉండాలి. ఖాళీ స్థలంపై ఎలాంటి లోన్ ఉండొద్దు. బిల్డింగ్ పైభాగంలో టవర్ ఏర్పాటు చేయాలనుకుంటే స్ట్రక్చరల్ సేఫ్టీ సర్టిఫికెట్ ఉండాలి. ఆసుపత్రులు, పాఠశాలలు పక్కన ఉండకూడదు. వాటికి 100 మీటర్ల దూరంలో ఉంటేనే అనుమతిస్తారు. టవర్ ఇన్‌స్టాలేషన్ కంపెనీలను సంప్రదించి టవర్లను మీ స్థలంలో ఇన్‌స్టాల్ చేసేందుకు ఆహ్వానించవచ్చు. ఆన్‌లైన్ ద్వారానూ సంప్రదించవచ్చు. కొన్నిసార్లు తమ సేవలను విస్తరించే క్రమంలో టెలికాం సర్వీస్ ప్రొవైడర్లే మిమ్మల్నే సంప్రదించవచ్చు. ఇన్‌స్టాలేషన్‌కు ముందే మీ స్థలం రేడియో ఫ్రీక్వెన్సీకి అనుకూలమా లేదో చూస్తారు

# ఎంఎస్ఎంఈలకు మరింత చేయూత



సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) ఎగుమతులకు మరింత చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సంస్థలు ఏదైనా కొత్త దేశం లేదా కొత్త ఎగుమతిదారులకు తమ... ఈయూతో త్వరలోనే ఎఫ్‌టీఏ : కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ బెర్న్ (స్విట్జర్లాండ్): సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) ఎగుమతులకు మరింత చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సంస్థలు ఏదైనా కొత్త దేశం లేదా కొత్త ఎగుమతిదారులకు తమ ఉత్పత్తులు ఎగుమతి చేయాలంటే అందుకు అయ్యే పూర్తి రిజిస్ట్రేషన్ చార్జీలు భరించాలని యోచిస్తోంది. ప్రస్తుతం స్విట్జర్లాండ్ పర్యటలో ఉన్న కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి పీయూష్ గోయెల్ ఈ విషయం వెల్లడించారు. ఇందుకోసం ప్రత్యేక పథకాన్ని తీసుకువస్తామన్నారు. ఈ పథకం ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం)లో భాగంగా ఉంటుందన్నారు. ఎగుమతుల రంగంలో ఉన్న దేశీయ కంపెనీలు విలువ జోడింపు, తమ బ్రాండ్ల ప్రచారంపై దృష్టి పెట్టాలని గోయెల్ కోరారు. ఈయూతో వాణిజ్య ఒప్పందం: స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కోసం యూరోపియన్ యూనియన్ దేశాలతో జరుగుతున్న చర్చలు ఏడాది లేదా ఏడాదిన్నరలో ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని గోయెల్ తెలిపారు. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే భారత-ఈయూ వాణిజ్యం ఆటుపోట్లు లేకుండా స్థిరంగా వృద్ధి సాధిస్తుందన్నారు. బ్రిటన్, యూఏఈలతో కుదుర్చుకున్న తరహాలోనే ఇతర దేశాలతోనూ ఎఫ్‌టీఏలు కుదుర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నట్టు వెల్లడించారు. భారత్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు స్విట్జర్లాండ్ కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఇందుకోసం ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేసేందుకూ సిద్దంగా ఉన్నట్టు తెలిపారు.ఎంఎస్ఎంఈలకు మరింత చేయూత

# మార్కెట్లో లాభాల స్వీకరణ



దేశీయ స్టాక్ మార్కెట్లో నాలుగు రోజుల వరుస ర్యాలీకి అడ్డుకట్ట పడింది. మదుపరులు బ్యాంకింగ్, ఇంధన రంగ షేర్లలో లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో ప్రామాణిక సూచీలు మిశ్రమంగా ముగిశాయి. మంగళవారం లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. ఉదయంసెషన్‌లో 235 పాయింట్ల వరకు ఎగబాకింది. అయితే, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫసీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి దిగ్గజ షేర్లలో అమ్మకాల కారణంగా సూచీలపై ఒత్తిడి పెరిగింది. ఒక దశలో 205 పాయింట్ల వరకు క్షీణించిన సెన్సెక్స్.. ఐటీ షేర్లలో కొనుగోళ్లతో చివరికి 53.49 పాయింట్ల నష్టంతో 82,391.72 వద్ద ముగిసింది. నిఫ్టీ మా త్రం ఒక పాయింటు పెరిగి 25,104.25 వద్ద స్థిరపడింది. 13నెలల కనిష్ఠానికి ఈక్విటీ ఫండ్లలోకి పెట్టుబడులు గత నెలలో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు 13 నెలల కనిష్ఠ స్థాయి రూ.19,013 కోట్లకు తగ్గాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో లార్జ్‌క్యాప్, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఫండ్లలోకి పెట్టుబడుల ప్రవాహం తగ్గడం ఇందుకు ప్రధాన కారణం. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (యాంఫీ) డేటా ప్రకారం.. ఈక్విటీ ఫండ్లలోకి నిధులు తగ్గడం వరుసగా ఇది ఐదో నెల. అంతేకాదు, ఈ ఏప్రిల్‌లో వచ్చిన రూ.24,269 కోట్ల పెట్టుబడులతో పోలిస్తే గత నెలలో 22 శాతం తగ్గుదల నమోదైంది.

## చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం..

## సోషల్ మీడియా ద్వారా యూజర్లు ఫిర్యాదు




ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌బాట్ చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. దీనిపై యూజర్లు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు. డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో సమస్య తలెత్తింది. మధ్యాహ్నం 3:15కి సమస్య గరిష్ఠ స్థాయికి చేరింది. మొబైల్ యాప్, వెబ్ రెండింటిలోనూ ఈ సమస్యను ఎదుర్కొన్నట్లు యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఏదైనా ప్రశ్నలు వేయగా దాన్ని స్వీకరించేందుకు చాట్ జీపీటీ నిరాకరిస్తోందని, ప్రశ్న తీసుకున్నా త్వరగా స్పందించడం లేదని యూజర్లు పేర్కొంటున్నారు. అంతేకాదు లాగిన్, నెట్‌వర్క్ ఎర్రర్, యాప్ సంబంధిత ఇతర సమస్యలు కూడా ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటి వరకూ వెయ్యికి పైగా ఫిర్యాదులు వచ్చినట్లు డౌన్‌డిటెక్టర్ తెలిపింది. 'చాట్ జీపీటీ డౌన్' అంటూ యూజర్లు ఎక్స్‌లో పోస్టులు పెడుతున్నారు. దేశంలో 88శాతం మంది వెబ్ సైట్ ద్వారా చాట్ జీపీటీ వినియోగించే వాళ్లు ఫిర్యాదు చేయగా, 8 శాతం మంది మొబైల్ అప్లికేషన్ ఉపయోగించే యూజర్లు ఫిర్యాదు చేశారు. 2022 చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పని చేసే చాట్‌జీపీటీని ఓపెన్ ఏఐ అందుబాటులోకి తెచ్చింది. ఈ చాట్‌బోట్ సాయంతో యూజర్లు తమకు అవసరమైన ఖచ్చితమైన సమాచారాన్ని సెకన్లలోనే అందుకోవచ్చు. ఎలాంటి క్లిష్ట ప్రశ్నకైన ఇది అలవోకగా సమాధానం చెబుతుండటంతో చాలా మంది దీన్ని వాడేందుకు మక్కువ చూపుతున్నారు.

శ్రీచక్ర

శుక్రవారం 05-06-2026

# పాత సిద్ధాంతాలు చచ్చాయి.. వాటినే పట్టుకుంటే అంతమే: ఆర్జీవీ



దర్శకుడు రామ్ గోపాల్ వర్మ శైలి ఎప్పుడూ భిన్నంగానే ఉంటుంది. అయితే తాజాగా -దురంధర్ 2- చిత్రం చూసిన తర్వాత ఆయనలో కనిపిస్తున్న మార్పు టాలీవుడ్‌లోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా సంచలనం సృష్టిస్తోంది. ఈ సినిమా చూసిన తర్వాత ఒక దర్శకుడిగా తాను మళ్ళీ పుట్టాలని కోరుకుంటున్నట్లు వర్మ ప్రకటించడం ఆయనలోని పరివర్తనకు అద్దం పడుతోంది. పాత సినిమా సిద్ధాంతాలన్నీ 19 మార్చి 2026తో అంతమయ్యాయని.. వాటినే ఇంకా పట్టుకుంటే ఎవరైనా నాశనం అవ్వక తప్పదని ఆయన కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. బ్యాండ్ మేళం రిజల్ట్.. కోన వెంకట్ ఏమంటారో మరి? దురంధర్- ఫ్రాంఛైజీ ఇచ్చిన స్ఫూర్తితో వర్మ తన తదుపరి చిత్రం -సిండికేట్-ను ప్రకటించారు. ఈ సినిమాను తన -గురువు-గా భావిస్తున్న ఆదిత్య ధర్‌కు అంకితం ఇచ్చారు. చనిపోయిన తనలోని దర్శకుడిని ఆదిత్య ధర్ మళ్ళీ బతికించాడని వర్మ భావిస్తున్నారు. అందుకే ఆదిత్య ధర్ స్కూల్ ఆఫ్ ఫిల్మ్ మేకింగ్‌ను ఫాలో అవ్వడం ద్వారానే అప్‌డేటెడ్‌గా ఉండగలమని ఆయన తోటి దర్శకులకు, రచయితలకు సూచించారు. అహాన్ని పక్కన పెట్టి ఈ కొత్త తరహా మేకింగ్‌పై పరిశోధన చేయాలని ఆయన కోరారు. కియరా లుక్‌కి అనన్య అసూయ చూసారా! వర్మ కొత్త సినిమా -సిండికేట్- కథాంశం కూడా చాలా ఆసక్తికరంగా ఉండబోతోంది. ఇది భారతదేశ ఉనికికే ముప్పు తెచ్చే ఒక అత్యంత శక్తివంతమైన , క్రూరమైన సంస్థ గురించి సాగే కథ. ఇందులో ఎలాంటి దెయ్యాలు లేదా అతీంద్రియ శక్తులు ఉండవు. కానీ మనుషుల మెదడులో ఉండే భయంకరమైన ఆలోచనలు, వారు చేసే ఘోరాలు చూస్తే ఇది ఒక హారర్ సినిమా చూసిన అనుభూతిని కలిగిస్తుందని వర్మ వివరించారు. -దురంధర్ 2- తర్వాత మొదలైన కొత్త సినిమా యుగానికి ఈ చిత్రం సరైన ఆరంభం అవుతుందని ఆయన నమ్ముతున్నారు.ాాశ్రీంశీ =ముං - నెగెటివ్ మనుషులకు దూరంగా ఉండండి: చిరంజీవి ఇంతకాలం తన సినిమాలకు హాలీవుడ్ క్లాసిక్ చిత్రాలే బెంచ్‌మార్క్ అని వర్మ నిజాయితీగా అంగీకరించారు. -రంగీలా-కు ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్, -రాత్-కు ఎక్సార్సిస్ట్, -సత్య-, -సర్కార్- వంటి చిత్రాలకు గాడ్‌ఫాదర్ స్ఫూర్తి అని ఆయన వెల్లడించారు. కానీ ఇప్పుడు -దురంధర్ 2- చూశాక తన పాత సినిమాలన్నీ ఏమాత్రం పనికిరానివిగా అనిపిస్తున్నాయని వర్మ వ్యాఖ్యానించారు. ఈ చిత్రం మేకింగ్, క్రాఫ్ట్, స్టోరీ టెల్లింగ్‌లో గాడ్‌ఫాదర్‌కే -గాడ్‌ఫాదర్- లాంటిదని ఆయన ఆకాశానికెత్తేశారు. పాపం ప్రతాప్ కాదు.. పాపం తిరువీర్ మొత్తానికి ఆదిత్య ధర్‌తో ఏర్పడిన ఆన్‌లైన్ స్నేహం వర్మను ఒక -మారిన మనిషి-గా మార్చేసింది. గతేడాది డిసెంబర్ నుంచి వీరిద్దరి మధ్య మొదలైన ఈ అనుబంధం ఇప్పుడు కొత్త తరహా సినిమాలకు బాటలు వేస్తోంది. ఇప్పటివరకు తాను నమ్మిన పాత సూత్రాలన్నింటినీ పక్కన పెట్టేసి, ఆధునిక మేకింగ్ శైలికి అనుగుణంగా తనను తాను మార్చుకోవాలని వర్మ తీసుకున్న నిర్ణయం ఆయనలోని కొత్త తపనను చాటిచెబుతోంది. ఈ క్రమంలో -సిండికేట్- సినిమాతో వర్మ మళ్ళీ తన పూర్వవైభవాన్ని అందుకుంటారో లేదో చూడాలి.



# నెగెటివ్ మనుషులకు దూరంగా ఉండండి: చిరంజీవి



ఏదైనా విషయాన్ని పాజిటివ్ గా చూడటం లేదా నెగెటివ్ గా చూడటం.. ఈ రెండిటి మధ్యా సన్నని లైన్ అడ్డు ఉంటుంది. పాజిటివిటీ ఉన్న చోట ప్రతిదీ సక్సెస్ గా మారుతుంది. అందుకే చాలా మంది నెగెటివిటీని దరి చేరనివ్వరు. ఈ జాబితాలో మెగాస్టార్ చిరంజీవి కూడా ఉన్నారు. మెగాస్టార్ తన జీవితానుభవాల నుండి నెగెటివిటీ పాజిటివిటీ గురించి అందించిన ఈ విలువైన సందేశం అందరినీ ఆకట్టుకుంటోంది. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనుకునే ప్రతి ఒక్కరికీ సానుకూల దృక్పథం చాలా అవసరమని మెగాస్టార్ చిరంజీవి ఓ సందర్భంలో పేర్కొన్నారు. ముఖ్యంగా కెరీర్ ప్రారంభ దశలో ఉన్నప్పుడు మన చుట్టూ ఉండేవారు మనల్ని ప్రోత్సహించేలా ఉండాలే తప్ప నిరుత్సాహపరిచేలా ఉండకూడదని ఆయన సూచించారు. మద్రాసు - పాండి బజార్ లో తాను ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని ఉదాహరణగా చూపుతూ.. నెగటివ్ ఆలోచనలు ఉన్న వ్యక్తుల వల్ల మనలోని ఆత్మవిశ్వాసం ఏ విధంగా దెబ్బతింటుందో వివరించారు. పాత సిద్ధాంతాలు చచ్చాయి.. వాటినే పట్టుకుంటే అంతమే: ఆర్జీవీ 1977లో సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న రోజుల్లో మద్రాసులోని పాండీ బజార్‌లో జరిగిన సంఘటనను ఆయన గుర్తు చేసుకున్నారు. అక్కడ కొందరు వ్యక్తులు తన రూపాన్ని, ముక్కును చూసి --వీడు హీరో అయిపోతాడంట.. వీడి మొహం చూడు-- అని వెటకారంగా మాట్లాడటం తనను ఎంతో కలిచివేసిందని చెప్పారు. ఉత్సాహంగా వెళ్లిన తాను ఆ నెగటివ్ మాటల వల్ల తీవ్రమైన నిరాశకు లోనై ఎంతో డల్ అయిపోయి రూమ్ కి తిరిగి వచ్చానని ఆవేదన వ్యక్తం చేశారు. మనం ఎదిగే క్రమంలో చాలా సున్నితంగా మానసిక సంఘర్షణతో ఉంటామని.. అటువంటి సమయంలో ఎప్పుడూ పాజిటివ్ వాతావరణంలోనే ఉండాలని చిరంజీవి హితవు పలికారు. ఫ్రస్ట్రేషన్‌లో ఉండే నెగటివ్ వ్యక్తుల దగ్గరకు వెళ్తే మనలోని శక్తి సన్నగిల్లుతుందని ఆయన హెచ్చరించారు. అందుకే ఆ రోజు ఆ సంఘటన తర్వాత తాను మళ్ళీ ఎప్పుడూ పాండీ బజార్ వైపు వెళ్లలేదని.. తన చుట్టూ ఎప్పుడూ సానుకూలత ఉండేలా జాగ్రత్త పడ్డానని తెలిపారు. బ్యాండ్ మేళం రిజల్ట్.. కోన వెంకట్ ఏమంటారో మరి? ఈ విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా ఆయన రెండు అద్భుతమైన ఉదాహరణలతో వివరించారు. ఇల్లు కట్టేటప్పుడు స్లాబ్ వేసిన వెంటనే వర్షం పడితే అది ఎలా నిరుపయోగం అవుతుందో.. అలాగే పాలు పెరుగుగా తోడుకుంటున్న సమయంలో ఒక్క చుక్క నిమ్మరసం పడితే ఎలా విరిగిపోతాయో చిరు లైవ్ ఎగ్జాంపుల్స్ చెప్పారు. కానీ స్లాబ్ ఆరిన తర్వాత నీరు పడినా, పాలు పెరుగుగా మారిన తర్వాత నిమ్మకాయ కలిపినా అవి మేలే చేస్తాయి. అంటే.. మనం ఇంకా నిలదొక్కుకుంటున్న సమయంలో వచ్చే విమర్శలు మన భవిష్యత్తును దెబ్బతీస్తాయని ఆయన విశ్లేషించారు. కియరా లుక్‌కి అనన్య అసూయ చూసారా! ప్రతికూల పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకోవడం వల్లే తనకు ఈ స్థాయి మానసిక స్థైర్యం వచ్చిందని చిరంజీవి స్పష్టం చేశారు. నెగటివిటీకి దూరంగా ఉంటూ.. కేవలం లక్ష్యం వైపు దృష్టి సారించడం ద్వారానే విజయం సాధ్యమవుతుందని చిరు సందేశాన్ని ఇచ్చారు. నిరంతరం మనల్ని మనం ప్రోత్సహించుకుంటూ.. సానుకూల మనుషుల మధ్య ఉంటేనే అనుకున్నది సాధించగలమని ఈ వీడియో ద్వారా అతడు తెలియజేశారు. మెగాస్టార్ చిరంజీవిలో ఉండే పాజిటివిటీ ఆయన అభిమానులతో పాటు ప్రజలందరిలో పాజిటివ్ ఎనర్జీని నింపుతుంది. మెగాస్టార్ చిరంజీలో ఈ పాజిటివిటీని నింపినది ఆధ్యాత్మికత. అన్ని కష్ట సమయాల్లోను తనను ఆంజనేయస్వామి తనను ఆదుకున్నారని చెబుతుంటారు. తనకు ఏ కష్టం వచ్చినా ఆంజనేయుడికి చెప్పుకుంటానని చిరు చాలా సందర్భాల్లో చెప్పారు.

# దిశా పటానీ అందాలకు సోషల్ మీడియాలో క్రేజ్.. ఫ్యాన్స్ ఫిదా

వరుణ్ తేజ్ నటించిన 'లోఫర్' సినిమాతో దిశా పటానీ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది.

బాలీవుడ్ హాట్ బ్యూటీ దిశా పటానీ తన గ్లామరస్ లుక్స్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. తెలుగులో 'లోఫర్' సినిమాతో ఎంట్రీ ఇచ్చి, రీసెంట్‌గా 'కల్కి 2898ాాణ'లో ప్రభాస్ సరసన మెరిసిన ఈ భామ, అటు సినిమాలతోనూ ఇటు హాట్ ఫోటోషూట్‌లతోనూ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తోంది. తాజాగా దిశా పోస్ట్ చేసిన మైండ్ బ్లాక్ అయ్యే పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. ఆమె అందచందాలకు నెటిజన్లు ఫిదా అవుతూ లైకులు, కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. ఆ విశేషాలు చూద్దాం .. పాత సిద్ధాంతాలు చచ్చాయి.. వాటినే పట్టుకుంటే అంతమే: ఆర్జీవీాాంజవతీఅంవఎవత్ టాలీవుడ్ ఎంట్రీ నుండి పాన్ ఇండియా స్టార్ వరకు : వరుణ్ తేజ్ నటించిన 'లోఫర్' సినిమాతో దిశా పటానీ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే తన క్యూట్ అండ్ హాట్ లుక్స్‌తో కుర్రాళ్ల మనసు దోచుకుంది. ఆ తర్వాత బాలీవుడ్‌లో వరుస అవకాశాలు అందుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఇక పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ సరసన 'కల్కి 2898ాాణ'లో నటించి మరోసారి టాలీవుడ్ వెండితెరపై మెరిసింది.ఇక సూర్య కంగువ మూవీ లో నటించి మెప్పించింది.ఇక గ్లోబల్ లెవల్ ప్రాజెక్టుల్లో భాగమవుతూ తన క్రేజ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తోంది. బ్యాండ్ మేళం రిజల్ట్.. కోన వెంకట్ ఏమంటారో మరి? సోషల్ మీడియాలో గ్లామర్ విందు: దిశా పటానీకి సోషల్ మీడియాలో ఉన్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. ఎప్పటికప్పుడు తన ఫిట్‌నెస్ వీడియోలను, గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోల్లో మెరిసే డ్రెస్ వేసుకుని, తన ఎద అందాలతో కుర్రాళ్లకు మెంటలెక్కించేలా స్టిల్స్ ఇచ్చింది. ఈ ఫోటోలు చూసిన వారెవరైనా దిశా అందానికి దాసోహం అనాల్సిందే. నెట్టింట మంటలు పుట్టించడంలో ఈమె రూటే సెపరేట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. కియరా లుక్‌కి అనన్య అసూయ చూసారా! బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్.. స్పెషల్ షోలతో బిజీ: కేవలం సినిమాలే కాకుండా, దిశా పటానీ టాప్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ కోట్లు గడిస్తోంది. ఫిట్‌నెస్ ఫ్రీక్ కావడంతో స్పోర్ట్స్ వేర్ మరియు ఫ్యాషన్ బ్రాండ్ల ప్రకటనల్లో ఈమెకు డిమాండ్ ఎక్కువగా ఉంది. అలాగే పలు స్పెషల్ షోలు, ఈవెంట్లలో తన డాన్స్ పర్ఫార్మెన్స్‌తో స్టేజ్‌పై నిప్పులు చెరుగుతుంది. ఇక బాలీవుడ్ టాప్ హీరోల సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు గ్లామర్ షోతో తన పాపులారిటీ తగ్గకుండా జాగ్రత్త పడుతోంది. నెగెటివ్ మనుషులకు దూరంగా ఉండండి: చిరంజీవి మొత్తానికి దిశా పటానీ అటు వెండితెరపై, ఇటు సోషల్ మీడియాలోనూ తన హవా కొనసాగిస్తోంది. నటనతో పాటు తన పర్ఫెక్ట్ ఫిజిక్‌తో యూత్ ఐకాన్‌గా మారింది. ప్రస్తుతం చేతిలో మరిన్ని క్రేజీ ప్రాజెక్టులు ఉన్న ఈ భామ, రాబోయే రోజుల్లో ఇంకెన్ని రికార్డులు సృష్టిస్తుందో చూడాలి. ఇక ఏదేమైనా దిశా పటానీ అప్‌డేట్ వచ్చిందంటే చాలు, నెటిజన్లు ఆ ఫోటోలపై ఒక లుక్కేయకుండా ఉండలేరు. ఈ బాలీవుడ్ భామ అందాలకు ఫిదా అవ్వని వారుండరంటే అతిశయోక్తి కాదు!

# ఫ్లాప్స్ తర్వాత వరుణ్ తేజ్ బిగ్ రిస్క్! చెల్లితో కలిసి కొత్త గేమ్ ప్లాన్



మెగా ఫ్యామిలీ నుంచి మరో ఆసక్తికరమైన కాంబినేషన్ రాబోతుంది. అయితే ఈ సారి కాంబినేషన్ హీరో-నిర్మాతగా అది కూడా చెల్లీ అన్న కలిసి. మెగా డాటర్ నిహారిక కొణిదెల- వరుణ్ తేజ్ ప్రాజెక్ట్ ఇప్పటికే ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. అన్నా చెల్లెళ్లుగా వ్యక్తిగతంగా ఉన్న బంధం ఇప్పుడు ప్రొఫెషనల్‌గా కూడా రూపుదిద్దుకోవడం ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మెగా ఫ్యాన్స్‌కు ఇది కేవలం మరో సినిమా కాదు, ఒక ఫ్యామిలీ కలయికగా భావించే అవకాశముంది. అందుకే ఈ సినిమాపై అంచనాలు గణనీయంగా పెరుగుతున్నాయి. వాలీబాల్ నేపథ్యంలో. ఈ సినిమాను వాలీబాల్ నేపథ్యంతో తెరకెక్కించనున్నట్టు సమాచారం. టాలీవుడ్‌లో స్పోర్ట్స్ డ్రామాలు అరుదుగా వస్తుంటాయి. వచ్చినప్పుడు కూడా అవి కంటెంట్ బలంపై ఆధారపడి నిలబడాలి. ఈ నేపథ్యంలో వాలీబాల్ లాంటి టీమ్ గేమ్‌ను కథకు కేంద్రంగా ఎంచుకోవడం ఆసక్తికరం. స్పోర్ట్స్ డ్రామాల్లో సాధారణంగా కనిపించే ఎమోషన్, టీమ్ స్పిరిట్ లాంటి అంశాలను కొత్తగా ప్రెజెంట్ చేయగలిగితే, ఈ సినిమా ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశం ఉంది. యదు వంశీ దర్శకత్వంలో. ఈ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహిస్తున్న యదు వంశీ ఇప్పటికే నిహారిక బ్యానర్ లోనే కమిటీ కుర్రోళ్ళుతో తన స్టోరీటెల్లింగ్ శైలిని నిరూపించుకున్నాడు. ఆ సినిమాలో యూత్ ఎమోషన్స్ ను సహజంగా చూపించిన విధానం మంచి స్పందన తెచ్చుకుంది. అదే టీమ్ ఇప్పుడు మరోసారి కలిసి పనిచేయడం ఈ ప్రాజెక్ట్‌కు అదనపు బలాన్ని చేకూస్తుంది. ఒకసారి సక్సెస్ అయిన కాంబినేషన్ మళ్లీ రావడం వల్ల, కథనం మరియు ట్రీట్‌మెంట్ విషయంలో ఒక స్థిరత్వం ఉండే అవకాశముంది. ప్రయోగాలు చేస్తున్న వరుణ్ మరోవైపు, వరుణ్ తేజ్ తన కెరీర్‌లో విభిన్న జానర్లను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నాడు. కమర్షియల్, యాక్షన్, ప్రయోగాత్మక సినిమాల మధ్య కెరీర్ ను బ్యాలెన్స్ చేస్తూ తనకు ప్రత్యేక ఇమేజ్ ఏర్పరచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. వాలీబాల్ నేపథ్యంలోని ఈ స్పోర్ట్స్ డ్రామా అతని కెరీర్‌లో మరో కొత్త దిశగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా ఫిజికల్ ట్రాన్స్ఫర్మేషన్, క్యారెక్టర్ డైనమిక్స్ లాంటి అంశాలు అతనికి నటుడిగా మరింత స్కోప్ ఇవ్వవచ్చు. గత కొన్ని సినిమాలుగా వరుణ్ వరుస ఫ్లాపులను ఎదుర్కొంటున్నాడు. ఈ మొత్తం ప్రాజెక్ట్‌కు కేంద్రంగా నిలుస్తోంది పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్. నిహారిక ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ బ్యానర్, కేవలం కమర్షియల్ ఫార్ములాలకే పరిమితం కాకుండా కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రత్యేక గుర్తింపు సాధించే దిశగా అడుగులేస్తోంది. కమిటీ కుర్రోళ్ళు సక్సెస్ తో ఇప్పటికే ఒక బలమైన ప్రారంభాన్ని అందుకున్న ఈ సంస్థ, ఇప్పుడు వరుసగా కొత్త కాన్సెప్ట్‌లను ఎంపిక చేసుకుంటూ బ్రాండ్‌గా ఎదగడానికి ప్రయత్నిస్తోంది. మొత్తంగా చూస్తే, మెగా ఫ్యామిలీ కాంబినేషన్, స్పోర్ట్స్ డ్రామా కాన్సెప్ట్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ రిపీట్, వరుణ్ తేజ్ కెరీర్‌లో కొత్త ప్రయోగం, అలాగే కంటెంట్ ఓరియెంటెడ్ ఇవన్నీ కలిపి ఈ ప్రాజెక్ట్‌ను రాబోయే రోజుల్లో ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు రానున్న నేపథ్యంలో, అంచనాలు మరింత పెరగడం ఖాయం.

Printed and Published and Owned by Dr. K. HARINATHA REDDY on behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printe d at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.com.